జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 28, ఆగస్టు 2023 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## వైసీపీ అరాచక పాలనలో కార్యకర్తలు ప్రాణాలు పోగొట్టుకున్నారు...

- పార్టీ కార్యకర్తల, నేతల కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు



అమరావతి, మహానాడు:
అన్ని విధాలా దెబ్బతిన్న రాష్ట్రాన్ని గాడిన పెడుతూనే పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చాం. సరైన మనిషి... సరైన చోట ఉంచుతామన్న మాటకు కట్టుబడి పార్టీ కోసం శ్రమించిన వారిని పదవుల్లో నియమిస్తున్నాం. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా మొన్నటి ఎన్నికల్లో పని చేశారు. గత అరాచక పాలనలో పార్టీ కార్యకర్తలు ప్రాణాలు, ఆస్తులు పోగొట్టుకున్నారని తెలుగు దేశం పార్టీ(టీడీపీ) అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం పార్టీ ఎమ్మెల్యేలు, మిగతా.. 2లో





# టీటీడీ బోర్డు.. పై చేయి ఎవరిది?

- బోర్డు భేటీలపై ఈఓ మాట ఫైనలంటున్న అధికారులు
- అది ఛైర్మన్ విచక్షణాధికారమేనంటున్న పాలకవర్గం
- మాజీ ఈఓ సాంబశివరావు దారిలో శ్యామలరావు?
- మూడు నెలలకు ఒకసారి మాత్రమేనంటున్న అధికారులు
- అయితే నెలకోసారి బోర్డు భేటీ కావాలంటున్న నిబంధనలు
- రెండురోజుల ముందు నోటీసు ఇచ్చి మీటింగ్ పెట్టిన దాఖలాలు
- కరుణాకర్‌రెడ్డి హయాంలో నెలకు రెండుసార్లు భేటీ అయిన వైనం
- బ్రహ్మోత్సవాల సమయంలో రెండుసార్లు భేటీ
- పాలకమండలిపై పట్టుకు అధికారుల యత్నం
- బోర్డు మీటింగులు నెలకా? మూడు నెలలకా?
- 'మూడు' మారుతున్న బోర్డు



మహానాడు ఫోకస్

(మార్తి సుబ్రహ్మణ్యం)

టీటీడీ బోర్డు తొలి సమావేశం ఇటీవలే జరిగింది. అయితే మళ్లీ సమావేశం ఎప్పుడు జరుగుతుంది? ఎన్నాళ్లకు జరుగుతుంది? నెలకా? మూడు నెలలకా? అసలు బోర్డు మీటింగ్ నిర్వహణపై తుది నిర్ణయం ఎవరిది? ఈఓదా? ఛైర్మన్‌దా? ఛైర్మన్ విచక్షణాధికారం పనిచేస్తుందా? ఇదీ ఇప్పుడు హాట్‌టాపిక్.

టీటీడీ పాలకవర్గ సమావేశాల నిర్వహణపై సందిగ్ధం నెలకొంది. అధికారులు ఒకమాట-పాలకవర్గం మరొకమాట చెబుతుండంతో, ఎవరి మాట నెగ్గుతుందన్న ఆసక్తి వ్యక్తమవుతోంది. గతంలో సాంబశివరావు ఈఓగా ఉన్నపుడు, ప్రతి మూడునెలలకోసారి టీటీడీ బోర్డు మీటింగ్ నిర్వహించేవారు. ప్రస్తుత ఈఓ, అధికారులు కూడా అదే పద్ధతి అనురిస్తే బాగుంటుందని సూచించినట్లు సమాచారం.

అంటే మూడునెలలకోసారి బోర్డు మీటింగు నిర్వహించాలన్నది అధికారుల అభిమతం. అప్పుడయితే అధికారులపై పెద్దగా పని భారం ఉండదు. అదే ప్రతి నెల సమావేశం నిర్వహిస్తే.. అజెండా, దానికి సంబంధించిన వివరాలు, ఆ నెలలో జరిగిన వ్యవహారాల వివరాలు అన్నింటినీ బోర్డుకు సమర్పించాల్సి ఉంటుంది. అందుకు ఎక్కువ పనిచేయాల్సి వస్తుంది. పైగా ప్రతి నెల భేటీ నిర్వహిస్తే, పాలకవర్గానికి అధికారులపై పట్టు లభిస్తుంది.

సహజంగా అధికారులు తమపై పాలకవర్గం పెత్తనం చేస్తే సహించలేరు. అసలు అలాంటి అవకాశమే వారికి ఇవ్వరు. బోర్డులో ఎవరైనా నోరున్న సభ్యులతో మాత్రమే జాగ్రత్తగా వ్యవహరిస్తారు. పొరపాటున ఛైర్మన్, లేదా సభ్యులెవరైనా అత్యుత్సాహం ప్రదర్శించి లెక్కలు, వివరాలు అడిగి ఇబ్బంది పెడితే, వారిపై సీఎంకు ఫిర్యాదు చేస్తుంటారు. గతంలో ఇలాంటి సంఘటనలు జరిగిన దాఖలాలు అనేకం.

జగన్ జమానాలో టీటీడీని శాసించిన జేఈఓ ధర్మారెడ్డికి మంత్రులు, ఎమ్మెల్యేలే భయపడేవారు. అసలు ఆయన వారిని ఖాతరు చేసేవారు కాదు. వైఎస్ హయాంలో ఛైర్మన్, సభ్యులు కొంత స్వతంత్రంగా వ్యవహరించేవారు. ఈఓ ప్రతిపాదనలను గుడ్డిగా సమర్ధించకుండా చర్చ పెట్టేవారు. అందులో కొందరు సభ్యులయితే, తమకు నచ్చని అంశాలపై డిసెంట్‌నోట్ ఇచ్చేవారు. బహుశా ఆ కారణాల వల్లనే ఏ ఈఓ అయినా , వీలైనంత తక్కువ సార్లు బోర్డు మీటింగు జరగాలని కోరుకుంటారు. ఇప్పుడూ అదే జరుగుతున్నట్లుంది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో బోర్డు ఛైర్మన్, పాలకవర్గానికి స్వేచ్ఛ ఉండేది. అధికారుల పెత్తనం-జోక్యం పరిమితంగానే ఉండేది. టీడీపీ హయాంలో ప్రతిసారీ అధికారుల పెత్తనమే ఎక్కువగా ఉంటుంది. కృష్ణమూర్తి ఛైర్మన్‌గా ఉన్నప్పుడే ఈఓ సాంబశివరావు, మూడునెలలకోసారి బోర్డు మీటింగ్ అన్న నిబంధన చూపించి, ఆ మేరకు అమలుచేశారు. ఇప్పటి అధికారులు కూడా ఆయననే అనుసరించాలని కోరుకుంటున్నట్లు కనిపిస్తోంది.

అయితే అధికారుల ప్రతిపాదనపై, పాలకమండలి ఎలా స్పందిస్తుందోనన్న ఆసక్తి కనిపిస్తోంది. మిగతా.. 2లో



## మారిటైమ్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

- మారిటైమ్ పాలసీ -2024 లక్ష్యం
- సుదీర్ఘ తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేద్దాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, మహానాడు:
రాష్ట్రంలో సుదీర్ఘ తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకునేలా ఏపీని మారిటైమ్ హబ్‌గా తీర్చిదిద్దాలని, దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

1,053 కి.మీ పొడవైన తీరప్రాంతాన్ని ప్రభావితం చేస్తూ ప్రపంచ స్థాయి సముద్ర తీర రాష్ట్రంగా మారిటైమ్ పాలసీని రూపొందించాలని అన్నారు. బుధవారం సచివాలయంలో దీనిపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి ఏపీని "వరల్డ్ క్లాస్ మారిటైమ్ స్టేట్‌గా, వినూత్న విధానాలతో తీరప్రాంతాన్ని అభివృద్ధి చేయడం, మౌలిక వసతుల కల్పన, సమర్ధవంతమైన పాలన ద్వారా సుస్థిర ఆర్థిక మిగతా.. 2లో

## విద్యార్థులు చనిపోతే గానీ స్పందించరా?

- వారం వ్యవధిలో మూడుసార్లు భోజనం వికటిస్తే అధికారులు నిద్రపోతున్నారా?
- నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే 5 నిమిషాల్లో అధికారులు హాజరవుతారు
- ప్రభుత్వ న్యాయవాదిపై హైకోర్టు సీజే తీవ్ర ఆగ్రహం
- అధికారులకు పిల్లలు లేరా?
- మాగనూర్ ఫుడ్ పాయిజన్‌పై హైకోర్టు సీరియస్



హైదరాబాద్,
నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించడంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వారం వ్యవధిలో మూడుసార్లు భోజనం వికటిస్తే అధికారులు నిద్రపోతున్నారా? అంటూ హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే అసహనం వ్యక్తం చేశారు. ఇది చాలా సీరియస్ అంశమని సీజే ధర్మాసనం అభిప్రాయపడింది. మిగతా.. 2లో

## నా డీఎన్‌ఏ బీజేపీ డీఎన్‌ఏ..

- మీలాగా పది పార్టీలు తిరిగిన డీఎన్‌ఏ కాదు
- వందరోజుల్లో హామీలు అమలుచేస్తామని.. సోనియా పేరుతో లేఖలు పంపడం నిజం కాదా?
- ఇంకా రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఉన్న రేషన్ కార్డులే
- అప్రజాస్వామిక భాషను కేసీఆర్ ప్రవేశపెడితే రేవంత్ కొనసాగిస్తున్నాడు.
- సీఎం రేవంత్ ఏడాది పాలనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫైర్



న్యూఢిల్లీ,మహానాడు:
తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన బీజేపీ పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులందరం ప్రధానమంత్రిని కలిశాం. గత పార్లమెంటు సమావేశాల సందర్భంగా రిక్వెస్ట్ చేశాం. ఇవాళ ప్రధాని టైమ్ ఇచ్చారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయని ప్రధానమంత్రి అడిగి తెలుసుకున్నారు. సమర్థవంతంగా ప్రాజెక్టుల అమలుకోసం.. ప్రొయాక్టివ్ గా పనిచేయాలని ప్రధాని సూచించారు. ప్రజా సమస్యల మీద మిగతా.. 2లో

## మీరు సహకరిస్తే జల్ జీవన్ మిషన్ సమర్ధవంతంగా పూర్తిచేస్తాం..

- ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



న్యూఢిల్లీ,మహానాడు:
దేశంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగు నీరు ఇవ్వాలనే బలమైన సంకల్పంతో రూపొందించిన జల్ జీవన్ మిషన్ పథకం లక్ష్యాలను ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం గాలికొదిలేసిందని, కేంద్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టును ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకువెళ్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి తెలియచేశారు. జల్ జీవన్ మిషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడంలో రాష్ట్ర విజన్‌ను గౌరవ ప్రధాని ఎదుట ఉంచారు. ఆంధ్రప్రదేశ్ లోని మారుమూల గ్రామాల్లో సైతం ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా మంచి నీరు అందించే జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ. 23 వేల కోట్లను కేటాయిస్తే, దానిలో కేవలం రూ. 2 వేల కోట్లను మాత్రమే గత ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరాలను మోడీకి తెలిపారు. ఖర్చు చేసిన నిధుల వల్ల పూర్తయిన పనులు కూడా ఏ మాత్రం ప్రయోజనం లేకుండా, నాసిరకంగా చేశారని పేర్కొన్నారు. ఢిల్లీలో రెండు రోజుల పర్యటనలో భాగంగా జాతీయ నాయకులు, కేంద్ర మంత్రులను వరుసగా మిగతా.. 5లో

## బీఆర్‌ఎస్ గురుకుల బాట

- ఈ నెల 30వ తేదీ నుంచి 7వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల బాట కార్యక్రమం
- గురుకుల, పాఠశాల విద్యను సంక్షోభంలోకి నెట్టిన రేవంత్ సర్కార్
- 11 నెలల్లో 48 మంది విద్యార్థుల మరణం. 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు
- పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో విద్యార్థులను పొట్టన బెట్టుకుంటున్న ముఖ్యమంత్రి
- విద్యా శాఖ మంత్రి లేడు. ముఖ్యమంత్రికి ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోతలేదు
- విద్యార్థులు చనిపోతున్న ఒక్క సమీక్ష కూడా నిర్వహించనీ ప్రభుత్వానికి ఉసురు తప్పదు
- గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరపున అధ్యయన కమిటీ
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ
- కమిటీ నివేదికను పార్టీకి సమర్పిస్తుంది
- ఈ నివేదిక అంశాలను సభలో లేవనెత్తనున్న బీఆర్ఎస్
- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,మహానాడు:
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వరుసగా కొనసాగుతున్న మరణాలు విషాద సంఘటనల నేపథ్యంలో, ఆయా విద్యాసంస్థల్లో



నెలకొన్న పరిస్థితులను తెలుసుకునేందుకు పార్టీ తరపున గురుకుల బాట పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. ఈనెల 30 తేదీ నుంచి వచ్చే నెల 7వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని కేటీఆర్ తెలిపారు.


ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ఉన్న గురుకుల విద్యాసంస్థలతో పాటు కేజీబీవీ, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలను కాలేజీలను పరిశీలిస్తారన్నారు. ఈ గురుకుల బాట కార్యక్రమానికి ఎంఎల్ఏ, ఎమ్మెల్సీ, ఎంపీ, మిగతా.. 2లో




## రోడ్డెక్కితే ఇక 'టోలు' తీసుడే!

- టోల్‌గేట్లు పెట్టి 'ప్రైవేటు' వసూళ్లు
- మొదట విడతగా 18 రోడ్లు ఎంపిక చేసిన ప్రభుత్వం
- రెండో విడతగా ఇంకో 88 రోడ్లు ప్రైవేట్ కు
- జిల్లా, రాష్ట్ర రహదారులు సైతం ప్రయివేటుకు
- ఆటో ఛార్జీలు.. సరకుల ధరలకు రెక్కలు
- మధ్యతరగతిపై మరింత భారం
- జనాలకు భారం
- సర్కారుకు ఆదాయం
- రోడ్ల నిర్వహణ బాధ్యత ప్రభుత్వానిదే
- ఇప్పుడు భారమంతా జనంపైనే

అమరావతి, మహానాడు:
రోడ్డెక్కే జనంపై 'టోలు' తీసేందుకు సర్కారు సిద్ధమవు తోంది. రాష్ట్రంలో రోడ్ల నిర్వహణకు సంబంధించి మిగతా.. 3లో



04

రాజును కొట్టిన ఎవరా ముగ్గురు?




03

ఈగల్ పేరుతో యాంటి నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్



03


రేవంత్.. కాళేశ్వరం కాంట్రాక్టరు ఇచ్చిన డొనేషను ఎందుకు వాపసు చేయలే?

### ఏడాది కాలంలో రూ.40,800 కోట్లు

## రైతులకు బాకీ

- రబీకి ఇవ్వాల్సిన రైతు భరోసా కూడా వెంటనే విడుదల చేసి పండుగ చేసుకోండి
- రైతులకు బాకీ పడ్డ రూ. 40,800 కోట్లు విడుదల చేసే మనసేదీ?
- 563 మంది రైతులు ప్రాణాలు కోల్పోయి నందుకు పండుగ చేస్తున్నావా రేవంత్ రెడ్డి?
- ఏడాదిగా రైతులను దగా చేసి, రైతు పండుగ పేరిట విజయోత్సవాలు జరపడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,మహానాడు:
రైతు సంక్షేమం కోసం 54,280 ఖర్చు చేసినట్లు చెప్పుకోవడం సిగ్గు చేటు. అందులో రూ. 27,486 కోట్లు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది, ఈ ప్రభుత్వం ఉన్నా ఖర్చు చేయాల్సిందే. రైతులకు బాకీ పడ్డ రూ. 40,800 కోట్లతో పాటు, ఈ రబీకి ఇవ్వాల్సిన రైతు భరోసా కూడా వెంటనే విడుదల చేసి పండుగ చేసుకోవాలి. మిగతా.. 3లో



జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 28, ఆగస్టు 2023 ||

## టీటీడీ బోర్డు.. పై చేయి ఎవరిది?

మొదటి పేజీ తరువాయి..

మూడునెలలకు ఒక భేటీ అంటే ఏడాదికి మూడుసార్లు మాత్రమే భేటీ అయ్యే అవకాశం ఉంటుంది. దానివల్ల బోర్డులో పదవులు తీసుకోవడం వృధా అన్నది సభ్యుల అభిప్రాయం. అదే ప్రతినెల సమావేశం నిర్వహిస్తే, టీటీడీలో జరిగే విషయాలతోపాటు, తమ దృష్టికి వచ్చిన అంశాలను బోర్డులో చర్చించి వాటిని పరిష్కరించే అవకాశం ఉంటుందన్నది వారి మనోభావన.

అసలు మూడునెలలకోసారి సమావేశం నిర్వహించడమంటే.. తమను నామమాత్రులను చేయడమేనన్నది వారి వాదన. నిజానికి ప్రతి నెలా బోర్డు సమావేశం నిర్వహించాల్సి ఉంది. భూమన కరుణాకర్ రెడ్డి హయాంలో అయితే, నెలకు రెండుసార్లు బోర్డు మీటింగు నిర్వహించిన దాఖలాలు బోలెడు. బ్రహ్మోత్సవాల సందర్భంలో అయితే, రెండుసార్లు మీటింగ్ నిర్వహించిన సందర్భాలు లేకపోలేదు.

అసలు రెండురోజుల ముందు నోటీసు ఇచ్చి, బోర్డు సమావేశం నిర్వహించుకునే వెసులుబాటు కూడా ఉంది. చైర్మన్ విచక్షణాధికారం ప్రకారమే వైఎస్ హయాంలో బోర్డు నడిచింది. అసలు వైఎస్ హయాంలో అయితే.. వచ్చే సమావేశ తేదీని, అంతకుముందు జరిగే బోర్డు మీటింగులోనే ఖరారు చేసేవారు.

ఈ నేపథ్యంలో..మూడునెలలకోసారి బోర్డు మీటింగు నిర్వహించాలన్న అధికారుల ప్రతిపాదన నిలుస్తుందా? లేక ప్రతినెలా మీటింగు నిర్వహించాలన్న నిబంధన గెలుస్తుందా? ఈ విషయంలో చైర్మన్ వైఖరి ఏమిటన్నది ఆసక్తికరంగా మారింది. చైర్మన్ సహా సభ్యులంతా కొత్తవారే కాబట్టి, వారిపై అధికారులు పట్టు సాధిస్తారా? లేక తమ హయాంలో తమ ముద్ర కనబరచాలన్న పట్టుదలతో పాలకమండలి అధికారులపై పట్టు బిగిస్తుందా?.. చూడాలి.



## రఘురామకృష్ణంరాజును కస్టడీలో తీవ్రంగా వేధించారు

- ప్రాసిక్యూషన్ జేడీ రాజేంద్రప్రసాద్ వెల్లడి

**గుంటూరు, మహానాడు:** రఘురామకృష్ణరాజుకు న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించగా కస్టడీలో తీవ్రంగా వేధించారు. నవ్వుతూ సీఐడీ కార్యాలయానికి వెళ్లిన వ్యక్తి కనీసం నడవలేని స్థితిలో బయటకు వచ్చారని ప్రాసిక్యూషన్ జాయింట్ డైరెక్టర్ వి.రాజేంద్రప్రసాద్ అన్నారు. కాళ్లను తాళ్ళతో కొట్టేసి కొట్టారు. గుండెలపై కూర్చుని చావబాదారు. రఘురామకృష్ణంరాజును చంపడానికి ప్రయత్నించారని రాజేంద్రప్రసాద్ తెలిపారు. రఘురామ కృష్ణం రాజు తనపై జరిగిన దాడి విషయం కోర్టుముందు చెప్పారు. తప్పుడు రిపోర్టు ఇచ్చిన జీజీహెచ్ వైద్యులు కూడా ఈ కేసులో నిందితులేనని ఆయన అన్నారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. మిలిటరీ ఆసుపత్రి వైద్యులు ఇచ్చిన నివేదిక ప్రకారం రఘురామ కృష్ణంరాజు శరీరం పై గాయాలు ఉన్నాయి. రఘురామకృష్ణంరాజు ను వేధించిన కేసులో 27 మందిని విచారించాం. అప్పట్లో విచారణ సందర్భంగా ఉన్న వారిని కూడా విచారించాం. ఆ మేరకు రఘురామ కృష్ణంరాజుపై దాడి జరిగినట్లు నిర్ధారణకు వచ్చాం. రఘురామ కృష్ణంరాజును వేధించిన విషయం వీడియో తీశారు. అప్పటి పెద్దలకు ఆ వీడియోలు పంపించారు. వారు ఎవరనేది త్వరలో తేలుతుంది.

## నా డీఎన్ఏ బీజేపీ డీఎన్ఏ..

మొదటి పేజీ తరువాయి..

ఎప్పుడూ పనిచేయాలి. ప్రభుత్వంతో మాట్లాడి ఆ సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. 8 మంది లోక్ సభ సభ్యులం, రాజ్యసభ్యుడైన డాక్టర్ లక్ష్మణ్ .. 7 శాసన సభ్యులు, ఒక ఎమ్మెల్సీ అందరం కలిశాం. బీజేపీ శాసనసభాపక్షనేత మహేశ్వర రెడ్డి కూతురు వివాహ పనులున్నందున హాజరు కాలేదు. గత ఏడాది డిసెంబర్ 7వ తేదీన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. వారం, పదిరోజుల్లో సంవత్సరం పూర్తికానుంది. ఎన్నికలకు ముందు హామీలు, డిక్లరేషన్లు, గ్యారెంటీలు, సబ్ గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. సమస్యల మీద మాట్లాడితే.. వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి దాడి చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తరహాలో.. రేవంత్ వ్యవహరిస్తున్నారు. మూసీ మీద ఆందోళన చేస్తే.. వ్యక్తిగతంగా మాట్లాడతారు తప్ప సమాధానం ఇవ్వరు. ఏడాది కాలంలో మీరేం పనిచేశారో చెప్పండి.

7న ప్రమాణ స్వీకారం చేస్తాం.. 9న సోనియా జన్మదినం సందర్భంగా.. రైతు రుణమాఫీ చేస్తామని చెప్పారు. ఏమైంది? డిసెంబర్ 9న పింఛన్లు పెంచుతామన్నారు? ఏమైంది? వందరోజుల్లో 6 గ్యారెంటీలు. ఏడాదిలో 420కి పైగా సబ్ గ్యారెంటీలు పూర్తిచేస్తామని చెప్పారు. ఏమైంది. ఇది పూర్తి వైఫల్యం. మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగ యువత.. విద్యారంగం ఇవాళ అన్ని రంగాల్లో సమస్యలు ఎక్కడికక్కడ పేరుకుపోయాయి. ఇవేవీ సాధించలేదు.. కానీ.. వారంరోజులపాటు ఉత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటు. ఏడాదిలో ఏం సాధించారు. బెదిరింపులు, తిట్ల పురాణాలు, వ్యక్తిగత దాడులు, అక్రమ కేసులు, గాలిమాటలు తప్ప.. ఈ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ సాధించిందేమీ లేదు. నేను సమస్య గురించి మాట్లాడితే.. కిషన్ రెడ్డి డీఎన్ఏ ఏంటి అని అడుగుతున్నారు. నా డీఎన్ఏ బీజేపీ డీఎన్ఏ. మీలాగా పది పార్టీలు తిరిగిన డీఎన్ఏ కాదు.. బీజేపీ పార్టీ తరపున.. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలమీద.. డిసెంబర్ 1 నుంచి 5 వరకు.. రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు చేపడతాం. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం.

నాలుగైదు నెలలుగా.. రెసిడెన్షియల్ స్కూల్స్ లో చదువుకునే విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు.అనేక రకాలుగా సంఘటనలు జరుగుతున్నాయి. విపక్షాలను తిట్టడం మీద పెట్టే దృష్టి పాలనమీద పెడితే.. రాష్ట్రం పరిస్థితి బాగుంటుంది. కానీ సీఎం దీన్ని పట్టించుకోవడం లేదు. రెండ్రోజుల క్రితం కొమురం భీం జిల్లాలో.. శైలజ అనే అమ్మాయి.. ఫుడ్ పాయిజనింగ్ తో చనిపోయింది. దీని మీద సీఎం కనీసం దృష్టిపెట్టరు. సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయరు. సంబంధం లేని విషయాలపైనా ఆయనకు ఆసక్తి ఎక్కువ. అందుకే బీజేపీ తరపున.. రాష్ట్ర ప్రభుత్వానికి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా.. ఇప్పటికైనా నిర్మాణాత్మకంగా పాలనమీద దృష్టిపెట్టాలని కోరుతున్నాను. రాజకీయ పరమైన ఆరోపణలు, ప్రత్యారోపణలతో.. తెలంగాణ నష్టపోతోంది. తెలంగాణ గతంలో బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ కారణంగా.. రాష్ట్రం నష్టపోతోంది. రాజకీయ వ్యవస్థ భ్రష్టు పడుతోంది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులు, వ్యక్తిగత దాడులు.. అసాధ్యమైన అంశాల్లో.. ప్రజలను మభ్యపెట్టేలా పనులు చేయడంలో ఇద్దరూ ఇద్దరే.

కాంగ్రెస్ వాళ్లు.. బీఆర్ఎస్ వాళ్లను చేర్చుకున్నారు.. బీఆర్ఎస్ వాళ్లు.. కాంగ్రెస్ వాళ్లను చేర్చుకున్నారు. చట్టాలకు తూట్లు పొడుస్తున్నారు. సకాలంలో నిర్ణయం తీసుకోవాలని చెప్పినా.. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. నిస్సిగ్గుగా.. కాంగ్రెస్ టికెట్ మీద గెలిచిన వారు బీఆర్ఎస్ లో చేరి.. మంత్రులయ్యారు. ఆ పార్టీ నాయకులు.. అక్కడ గెలిచి.. ఇక్కడ మంత్రులయ్యారు. ఇంతకన్నా సిగ్గుచేటు ఉంటుందా? ఇంతకన్నా రికార్డులు, సాక్ష్యాలు ఇంకేం కావాలి?

ప్రభుత్వాలు హామీల అమలుకు సమయం ఇవ్వాలి. కానీ రెండ్రోజుల్లో హామీలు ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పడం.. వందరోజుల్లో హామీలు అమలుచేస్తామని.. సోనియా గాంధీ పేరుతో లేఖలు పంపడం.. నిజం కాదా? నిరుద్యోగులు.. రాహుల్, రేవంత్ చెప్పిన మాటలను విని మోసపోయారు. జాబ్ క్యాలెండర్లు విడుదలతో యువతను మోసం చేశారు. రైతులకు రైతు భరోసా.. కౌలు రైతులకు, రైతు కూలీలకు ఇస్తామన్న డబ్బుల సంగతేంది? మహిళలకు రూ.2,500 ఇస్తామన్న సంగతేమైంది? నిరుద్యోగ భృతి, ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తామన్నారు? ఎందరికి అందింది? సుమారు 13 పంటలకు రూ.500 బోనస్ ఇస్తామన్నారు. కనీసం వరికి కూడా ఇవ్వకుండా.. సన్నబియ్యం, దొడ్డు బియ్యం అని కొత్త రూల్స్ జోడించడం దారుణం. ధాన్యం కొనుగోలును.. కేంద్రం డబ్బులిచ్చి కొంటుంటే.. కొనుగోలు కేంద్రాల నిర్వహణ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి చేతకావడం లేదు. మహిళలకు సంబంధించి.. తులం బంగారం, కల్యాణ లక్ష్మి, వృద్ధాప్య పింఛన్, దివ్యాంగుల పింఛన్.. ఒక్క రూపాయి కూడా పెరగలేదు. ఉన్నది సరిగ్గా ఇవ్వడం లేదు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఉన్న రేషన్ కార్డులే ఇంకా నడుస్తున్నాయి. రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు అవుతున్నా.. తెలంగాణ రాష్ట్రంలో ఒక్కకొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేక పోవడం దురదృష్టకరం. పాలనమీద దృష్టిపెట్టాలని కాంగ్రెస్‌కు సూచిస్తున్నాను. ముఖ్య మంత్రి హుందాగా వ్యవహరించాలి.ఎవరైనా సమస్యమీద మాట్లాడితే.. వ్యక్తిగతంగా విమర్శించే ప్రయత్నం, దిగజారి మాట్లాడే ప్రయత్నం సరికాదు. అప్రజాస్వామిక భాష మాట్లాడటాన్ని కేసీఆర్ ప్రవేశపెడితే.. రేవంత్ కొనసాగిస్తున్నాడు.

## ప్రధాని మోదీతో ముగిసిన పవన్ భేటీ





**న్యూఢిల్లీ,మహానాడు:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. పార్లమెంట్‌లోని ప్రధాని కార్యాలయంలో దాదాపు అరగంట పాటు సాగిన ఈ సమావేశంలో ఏపీకి సంబంధించి పలు కీలక అంశాలపై ప్రధాని మోదీతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చర్చించినట్లు తెలుస్తోంది. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. తొలిసారి ఢిల్లీలో ప్రధానితో పవన్ భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ప్రధాని మోదీతో భేటీకి ముందు కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌తో సైతం పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. పవన్ వెంట ఎంపీలు వల్లభనేని బాలశౌరి, ఉదయ శ్రీనివాస్‌లు ఉన్నారు. ఇక పార్లమెంట్ భవనంలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి.. పవన్‌ను కలిశారు. పవన్ కళ్యాణ్తన పర్యటనలో భాగంగా మంగళవారం పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. ఈ సందర్బంగా రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టులు, పథకాలకు సంబంధించిన అంశాలు చర్చించారు. ఉప రాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్‌తో సైతం పవన్ భేటీ అయ్యారు.

## వైసీపీ అరాచక పాలనలో కార్యకర్తలు ప్రాణాలు పోగొట్టుకున్నారు...

మొదటి పేజీ తరువాయి..

ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, గ్రామస్థాయి కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్ లో మాట్లాడారు.

ఇంకా, ఆయన ఏమన్నారంటే.. అయినా భయపడకుండా పోరాటం చేయడం వల్ల 57 శాతం ఓట్లతో 93 శాతం స్ట్రైక్ రేట్ తో కూటమి విజయం సాధించింది. ఓడిపోయిన 11 సీట్లు కూడా అతి తక్కువ మెజారిటీతోనే. కొత్తగా పొలిటికల్ గవర్నెన్స్ విధానం తీసుకొచ్చాం. పార్టీని ప్రభుత్వంతో అనుసంధానం చేసి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం. కొద్ది రోజుల్లోనే సాగునీటి సంఘాలు, కో-ఆపరేటివ్ ఎన్నికలు జరగనున్నాయి. వీటిల్లో కూడా కూటమి అభ్యర్థులే విజయం సాధించేలా పని చేయాలి. పార్టీ సభ్యత్వాన్ని గత నెల 26న ప్రారంభించాం... ఇప్పటికి 52.45 లక్షల మంది కార్యకర్తలు సభ్యత్వం తీసుకున్నారు. ఇదొక చరిత్ర.

రాజంపేట, కుప్పం, కల్యాణదుర్గం, పాలకొల్లు, ఆత్మకూరు, మంగళగిరి, కనిగిరి, కోడూరు, వినుకొండ, కావలి నియోజకవర్గాలు టాప్ 10లో ఉన్నాయి. అక్కడి నాయత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. సభ్యత్వాల నమోదపై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని లక్ష్యం దిశగా తీసుకెళ్తున్న మంత్రి లోకేష్ ను అభినందిస్తున్నా.

రోజుకు వేలాదిగా సభ్యత్వాలు నమోదువుతున్నాయి. తెలంగాణలో కూడా సభ్యత్వ నమోదు వేగం పుంచుకుంటోంది. రూ.1 లక్షతో శాశ్వత సభ్యత్వ విధానం మొదటిసారి తెచ్చాం. దీనికి కూడా అనూహ్యమైన స్పందన వస్తోంది. శాశ్వత సభ్యత్వ రుసుం ద్వారా వచ్చే వాటితో నిరుపేద కార్యకర్తల కుటుంబాలను ఆదు కుంటాం. గతంలో రూ.100లతో రూ.2 లక్షలు బీమా ఉండేది... ఇప్పుడు దాన్ని రూ.5 లక్షలకు పెంచాం. రాబోయే రోజుల్లో కార్యకర్తలను ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకొస్తాం. 5 ఏళ్లలో పార్టీ కేడర్ కు రూ.140 కోట్లు బీమా, ఆరోగ్యం, విద్య కోసం సాయం అందించాం. టీడీపీ బలోపేతానికి అన్ని ఆర్గనైజేషన్లలో పార్టీ నాయకత్వాన్ని నియమిస్తాం. రోడ్ల మరమ్మతులకు రూ.14 వందల కోట్లు మంజూరు చేశాం.

సంక్రాంతి నాటికి రాష్ట్రంలో ఎక్కడా రోడ్లపై గుంతల్లేకుండా చేస్తాం. యువతకు ఉద్యోగ లక్పనే ప్రధాన లక్ష్యంగా ముందుకెళుతున్నాం. మనం చేసే రాజకీయం కేవలం ప్రజల కోసమే. ప్రజలను చైతన్యవంతం చేస్తూ మనం చేస్తున్న మంచి కార్యక్రమాలను వివరించాలి. ఇది సంక్షేమానికి పెద్ద పీట వేసే ప్రభుత్వం. అభివృద్ధికి నాంది పలుకుతున్నాం. సుపరిపాలనకు ప్రాధాన్యతనిస్తున్నాం. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తప్పులు చేసిన వారిని చట్టపరంగా శిక్షపడేలా చేస్తాం. గత ఐదేళ్లు విచ్చలవిడితనంతో ఎక్కడికక్కడ భూ సమస్యలు సృష్టించారు. త్వరలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరిస్తాం.

## బీఆర్ఎస్ గురుకుల బాట

మొదటి పేజీ తరువాయి..

స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, విద్యార్థి విభాగం నాయకులకు సహకారం అందించాలని కేటీఆర్ సూచించారు. బాలికల విద్యాసంస్థల్లో పార్టీ తరఫున విద్యార్థి విభాగం మహిళా నాయకులు, పార్టీ మహిళా నాయకులు సందర్శిస్తారని కేటీఆర్ తెలిపారు. జడ్పీ చైర్మన్లు ఎంపీపీలు, ఎంపీటీసీలు కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మహిళా సీనియర్ నాయకులు గురుకుల విద్యా సంస్థలను సందర్శించి బాలిక సమస్యలను అధ్యయనం చేసి నివేదిక ఇస్తారని చెప్పారు.

గురుకులాల్లో విద్యార్థులు మరణించడం, విషాహారం కారణంగా విద్యార్థులు హాస్పిటల్ పాలవుతున్న ఘటనలపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాలనను గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థులకు చావులకు ఈ ముఖ్యమంత్రేకారణమవుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రాష్ట్ర వ్యాప్తంగా 48 విద్యార్థులు మరణించడం బాధాకరమన్నారు.

విద్యాసంస్థల్లో ఉన్న దుర్భరమైన పరిస్థితులను తట్టుకోలేక 23 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని...8 మంది అనుమానాస్పదంగా మృతి చెందారన్నారు. నలుగురు విషాహారం తిని...మరో 13 మంది ఆనారోగ్యంతో చనిపోయారన్నారు. అంతేకాకుండా గత ఏడాది కాలంలో 38సార్లు ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగాయని చెప్పారు. 886 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన హాస్పిటల్ పాలు కాగా...నలుగురు విద్యార్థులు మరణించారన్నారు. వాంకిడి లో విషాహారం తిని శైలజ అనే విద్యార్థిని చనిపోయిన ఘటన మరవకముందే మహబూబ్ నగర్ జిల్లాలో వరుసగా ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరగటం చూస్తుంటే ఈ ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందో అర్థం చేసుకోవచ్చన్నారు.

ముఖ్యమంత్రికి పరిపాలన అనుభవం లేకపోవటం, కీలకమైన విద్యాశాఖను ఆయన తన దగ్గరే పెట్టుకొని నిర్లక్ష్యం చేస్తుండటం విద్యార్థుల పాలిట శాపంగా మారిందన్నారు. మొదటి సంఘటన జరిగి నప్పుడే ఈ ముఖ్యమంత్రి స్పందించి ఉంటే ఇంత మంది విద్యార్థుల ప్రాణాలు పోయి ఉండేవి కాదన్నారు. ఇంత జరుగుతున్న కూడా ఈ ముఖ్యమంత్రికి ఆ పిల్లల తల్లితండ్రులు కడుపుకోత కనిపించటం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు.

ఢిల్లీకి 28 సార్లు వెళ్లటానికి ముఖ్యమంత్రికి సమయం ఉంది కానీ బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చనిపోతుంటే కనీసం ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించాలన్న సోయి లేదా అని ఆయన ప్రశ్నించారు. పిల్లలకు సరైన అన్నం పెట్టటం, వారి బాగోగులు చూసుకోవటం కూడా చేతకాని దద్దమ్మ ప్రభుత్వమిదంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరితే బీఆర్ఎస్వి నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని చెప్పారు. ఇది ప్రజాపాలన కాదు...విద్యార్థులను పొట్ట పెట్టుకుంటున్న పాపపు పాలన అని మండిపడ్డారు.

విద్యార్థుల చావులను పట్టించుకోని ఈ ప్రభుత్వానికి తప్పకుండా వారి ఉసురు తగులుతుందని అన్నారు. నిర్వహణ చేతకాక ఈ ప్రభుత్వం గురుకుల, పాఠశాల విద్యను పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిందని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులను చదవుకు దూరం చేసే కుట్రలో భాగంగా రేవంత్ రెడ్డి ఇంత నిర్దయగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇన్ని వరుస సంఘటనలు జరుగుతున్నప్పటికీ ముఖ్యమంత్రికి చీమ కుట్టినట్లైనా లేదా అని ప్రశ్నించారు. మొదటి సంఘటన జరిగినప్పుడే ఈ ముఖ్యమంత్రి స్పందించి ఉంటే విద్యార్థుల మరణాలు జరిగి ఉండేవి కాదన్నారు.

### గురుకుల బాట కార్యక్రమం కోసం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అధ్యయన కమిటీని ఏర్పాటుచేసిన కేటీఆర్

గురుకుల విద్యాసంస్థల నిర్వహణలో అపారమైన అనుభవమున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో కమిటీని వేస్తున్నట్లు కేటీఆర్ చెప్పారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సహా సభ్యులుగా డాక్టర్ ఆంజనేయులు గౌడ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, రాజారామ్ యాదవ్, వాసుదేవ రెడ్డి ఉంటారన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి విద్యా సంస్థల నిర్వహణ, అక్కడి సమస్యలపై సమగ్ర అవగాహన ఉందని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగే గురుకుల బాటలో భాగంగా రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యాసంస్థలతో పాటు కస్తూర్బా కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్, రెసిడెన్షియల్ కాలేజీలను సందర్శించనున్నారు. అక్కడ నెలకొన్న పరిస్థితులను అధ్యయనం చేయనున్నారు. కమిటీ ఈ నెల 30 నుంచి వచ్చే నెల 7 వ తారీఖు వరకు రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలను సందర్శించి అక్కడి స్థితిగతులు, సౌకర్యాలను, పరిస్థితులను తెలుసుకోనుంది. విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఎదుర్కొంటోన్న సమస్యలు, తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయనుంది.

కమిటీ అందించే నివేదిక ఆధారంగా గురుకుల విద్యాసంస్థల సమస్యలను గుర్తించి వాటి పరిష్కార మార్గాలను ప్రభుత్వానికి సూచిస్తామని కేటీఆర్ చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకుంటే వివిధ రూపాల్లో ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తామన్నారు.

ఈ అంశాన్ని తాము రాజకీయం చేయాలని ప్రయత్నించటం లేదని చెప్పారు. విద్యార్థుల మరణాలను నివారించటం విఫలమవటం, వారికి నాణ్యమైన ఆహారాన్ని అందించలేకపోతున్న దానిపై ప్రభుత్వమే ఆత్మవిమర్శ చేసుకోవాలని కేటీఆర్ సూచించారు. అదే విధంగా కమిటీ నివేదికలో ప్రస్తావించే అంశాలను తాము శాసన సభలో లేవనెత్తుతామని ఈ సందర్భంగా కేటీఆర్ తెలిపారు.

## విద్యార్థులు చనిపోతే గానీ స్పందించరా?

మొదటి పేజీ తరువాయి..

కాగా, ఫుడ్ పాయిజన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది.

ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు చనిపోతే కానీ స్పందించరా? అంటూ హైకోర్టు సీజే ధర్మాసనం ప్రభుత్వం తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని మండిపడింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదని హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది.

ఈ సంఘటనపై వారంలోగా కౌంటర్ దాఖలు చేస్తామన్న ప్రభుత్వ న్యాయవాదిపై హైకోర్టు సీజే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

జిల్లా కేంద్రంలో ఉండే అధికారిని సంప్రదించి వివరాలు సేకరించడానికి వారం వ్యవధి ఎందుకని సీజే ప్రశ్నించారు.

హైకోర్టు ఆదేశాలు ఇస్తేనే అధికారులు పనిచేస్తారా? అంటూ ఆగ్రహించారు.

నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే 5 నిమిషాల్లో అధికారులు హాజరవుతారని చురకలు అంటించారు. అధికారులకు కూడా పిల్లలు ఉన్నారు కదా అని ఈ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం గుర్తు చేసింది. అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఉన్నత న్యాయస్థానం చెప్పింది.

భోజన విరామం తర్వాత ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అందిస్తామని హైకోర్టుకు ఏఏజీ తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తరచూ భోజనం వికటిస్తోందని హైకోర్టుకు చిక్కుడు ప్రభాకర్ తెలిపారు.

## మారిటైమ్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

మొదటి పేజీ తరువాయి..

వృద్ధి సాధించడం" రాష్ట్ర విజన్‌గా పేర్కొన్నారు.

మారిటైమ్ పాలసీలో నాలుగు ముఖ్యాంశాలు :

పోర్ట్ డెవలప్‌మెంట్, ప్రాట్ ప్రాక్సిమల్ ఏరియా డెవలప్‌మెంట్, షిప్ బిల్డింగ్ క్లస్టర్, అనుబంధ సముద్ర కార్యకలాపాలు.. ఇలా నాలుగు ముఖ్య ప్రతిపాదిత అంశాలు మారిటైమ్ పాలసీలో పొందుపరుస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి అంశం కింద ఫోకస్ ప్రాంతాలు గుర్తించామని చెప్పారు.

**మారిటైమ్ హబ్ కోసం ముఖ్యమంత్రి ఆదేశాలు :**

1. హబ్, స్పోక్ మోడల్‌ను స్వీకరించడం ద్వారా హై కెపాసిటీ పోర్టుల అభివృద్ధిపై దృష్టి పెట్టండం.
2. పోర్ట్ ప్రాక్సిమల్ ప్రాంతాలు పరిశ్రమలు, R&B, టూరిజం శాఖతో అనుసంధానించడం.
3. భవిష్యత్తు అభివృద్ధి కోసం రాష్ట్రంలోని మూడు పారిశ్రామిక కారిడార్లను లింక్ చేయడం.
4. ఏదైనా మౌలిక వసతుల కల్పన కోసం ప్రజలను భాగస్వాములను చేయడం.
5. ఫిషింగ్ హార్బర్‌లు, పోర్ట్‌ల అభివృద్ధి కోసం P4 మోడల్‌ను ప్రోత్సహించడం.
6. గ్లోబల్ స్థాయి సంస్థలు రాష్ట్రంలో నౌకానిర్మాణం, ఓడల మరమ్మతుల పరిశ్రమలు నెలకొల్పేలా ఆకర్షించడం.
7. ఆర్ఓ-ఆర్ఓ, ఆర్ఓ-పాక్స్ సేవలతో సహా అంతర్గత జలమార్గాల కోసం హైబ్రిడ్ మోడల్‌ను అమలు చేయడం.
8. సముద్ర రంగంలో పర్యాటకం, గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాలను ఏకీకృతం చేయడం.
9. ఏపీలో మారిటైమ్ యూనివర్సిటీ స్థాపించడానికి అందుకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి, పరిశోధన తదితర అంశాలలో తోడ్పాటు కోసం ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ (MU), జజుమీా, IITలను భాగస్వాములుగా చేసుకోవడం.
10. ఈ రంగంలో సంస్కరణల ద్వారా ఆర్బిట్రేషన్, డిస్ప్యూట్ రిజల్యూషన్ మెకానిజం కొరకు ఉత్తమ పద్ధతులను ప్రవేశపెట్టడం.

ఈ లక్ష్యాలను సాధించడానికి ఏపీ మారిటైమ్ బోర్డును బలోపేతం వంటివి చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. క్రూయిజ్ టెర్మినల్స్, ఫ్లోటెల్స్ వంటి వాటితో మారిటైమ్ టూరిజం అభివృద్ధి చేయాలన్నారు. అలాగే, క్లీన్ ఎనర్జీ వినియోగించి స్వయం సమృద్ధి సాధించేలా పోర్టులను తీర్చిదిద్దాలన్నారు.

**ఎక్సిమ్ కార్గోలో రాష్ట్రం మొదటి స్థానం**

రాష్ట్రం ప్రస్తుతం నాన్ మేజర్ పోర్టుల కేటగిరీలో ఎక్సిమ్ కార్గో హ్యాండిల్‌లో 16% వృద్ధితో దేశంలో రెండవ ర్యాంకు సాధించిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 15.89 లక్షల కోట్ల జీఎస్డీపీ సాధిస్తామని అంచనా వేశామన్నారు. సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతుల్లో గత ఆర్థిక సంవత్సరానికి గాను 32% వృద్ధితో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నామన్నారు. 2023-24 సంవత్సరం జాతీయ జీడీపీలో రాష్ట్ర వాటా 4.84 శాతంగా ఉందన్నారు.

**అటు పోర్టులు - ఇటు ఫిషింగ్ హార్బర్లు**

రాష్ట్రంలో ప్రస్తుతం మేజర్ పోర్టు విశాఖపట్నంతో సహా, నాన్ మేజర్ పోర్టులు 5, నిర్మాణంలో ఉన్న గ్రీన్ ఫీల్డ్ పోర్టులు 4, నోటిఫై చేసిన పోర్టులు 7 వరకు ఉన్నాయి.

ఫిషింగ్ హార్బర్లు ఫేజ్ -1 కింద రాష్ట్రంలో జువ్వలదిన్నె, ఉప్పాడ, నిజాంపట్నం, మచిలీపట్నంలో నిర్మాణ దశలో ఉండగా, ఫేజ్-2 కింద బుడగట్లపాలెం (శ్రీకాకుళం), పూడిమడక (అనకాపల్లి), కొత్తపట్నం (ప్రకాశం), ఓడరేవు (బాపట్ల), బియ్యపుతిప్ప (పశ్చిమగోదావరి), మంచినీళ్లపేట (శ్రీకాకుళం) ఫిషింగ్ హార్బర్లు ప్రతిపాదన దశలో ఉన్నాయి. ఏపీ పోర్టు పాలసీ-2015లో పోర్టుల అభివృద్ధి, ఉత్తర-మధ్య భారతానికి సరుకు రవాణా, ప్రైవేట్ సెక్టార్‌కు ప్రోత్సాహం, పోటీ వాతావరణం, పారదర్శకతకు పెద్దపీట వేయడం జరిగింది. ఈసారి ఇంతకుమించేలా మారిటైమ్ పాలసీ-2024ని తీర్చిదిద్ది తుదిరూపం ఇచ్చే పనిలో అధికారులు ఉన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 28, ఆగస్టు 2023



## థాయ్‌లాండ్ నుంచి విశాఖకు అత్యంత ప్రమాదకరమైన బల్లులు

విశాఖపట్నం,మహానాడు:
అక్రమంగా తరలిస్తున్న అత్యంత ప్రమాదకరమైన బల్లులను విశాఖ విమానాశ్రయంలో కస్టమ్స్, డీఆర్ఐ అధికారులు పట్టుకున్నారు. నీలిరంగు నాలుక కలిగిన బల్లులు 3, వెస్టన్ బల్లులు మూడింటిని స్వాధీనం చేసుకున్నారు. థాయ్‌లాండ్ నుంచి భారత్‌కు అక్రమంగా వీటిని తీసుకొచ్చినట్టు అధికారులు గుర్తించారు.

డీఆర్ఐ,అటవీశాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన సోదాల్లో వీటిని గుర్తించారు. స్వాధీనం చేసుకున్న బల్లులను డీఆర్ఐ అధికారులు ఎయిర్‌పోర్టు పోలీసులకు అప్పగించారు.



### ఏడాది కాలంలో రూ.40,800 కోట్లు

## రైతులకు బాకీ

**మొదటి పేజీ తరువాయి..**

ఏడాది పాలనలో రైతులను విజయవంతంగా దగా చేసినందుకు రైతు పండుగ అంటూ మూడు రోజుల విజయోత్సవాలు చేస్తున్నావా రేవంత్ రెడ్డి?

గొప్పగా చెప్పిన వరంగల్ రైతు డిక్లరేషన్ లోని 9 హామీల్లో ఒక్కటీ అమలు చేయనందుకు పండుగ చేస్తున్నావా రేవంత్ రెడ్డి? రుణమాఫీ ఎగ్గొట్టి, రైతు భరోసా బోగస్ చేసి, కనీస మద్దతు ధరకు పంట కొనుగోలు చేయకుండా రైతులను ఏడ్పిస్తున్నందుకు చేస్తున్నావా రేవంత్ రెడ్డి? మీ ఏడాది దుర్మార్గ పాలనలో 563 మంది రైతులు ప్రాణాలు కోల్పోయినందుకు పండుగ చేస్తున్నావా రేవంత్ రెడ్డి?

చెప్పింది కొండంత, చేసింది గోరంత. ఎన్నికల ప్రచారంలో రైతులను మభ్య పెట్టావు. అధికారంలోకి వచ్చాక నిండా ముంచావు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మీరు ఏం చేసింది? కేసీఆర్ ఇచ్చిన రైతుబంధు పథకానికి ఎగనామం పెట్టారు. నూటొక్క దేవుళ్ల మీద ఒట్టు పెట్టి రుణమాఫీ చేస్తానని మోసం చేశారు. సగం మందికి మొండి చెయ్యి చూపారు.

24 గంటల నాణ్యమైన కరెంటు అందించలేక చేతులెత్తేశారు. పంటలకు మద్దతు ధర లేదు, అన్ని పంటలకు బోనస్ అసలే లేదు. కొనుగోలు కేంద్రాలు లేవుబీ అది పత్తి అయినా, ధాన్యం అయినా. కౌలు రైతులకు, రైతు కూలీలకు ఇస్తానన్న భరోసా దిక్కులేదు. ఈ ఏడాది పాటు రైతులకు మీరు చేసిన మోసాన్ని కప్పిపుచ్చుకునేందుకు రైతు పండుగ నిర్వహించడం సిగ్గుచేటు. పైగా, ఏడాది పాలనలో రైతు సంక్షేమం కోసం 54,280 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రచారం చేసుకోవడం నవ్విపోదురుగాక నాకేంటి సిగ్గు అన్నట్టుగా ఉంది.

రైతు బీమా, ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోళ్ళ కోసం మీరు ఖర్చు చేసినా అని చెప్పిన రూ. 27,486 కోట్లు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు చేసింది. ఏ ప్రభుత్వం ఉన్నా చేయాల్సి ఉంటుందే. కానీ, కొత్తగా తామేదో రైతులకు చేసినట్లు డబ్బా కొట్టుకోవడం రైతులను మరోసారి మోసం చేయడమే. ఇదేనా కాంగ్రెస్ మార్కు మార్పు?

మీ మేనిఫెస్టో ప్రకారం రైతులకు పడిన బాకీ... రుణమాఫీ కింద దాదాపు 14,000 కోట్లు, ఖరీఫ్ రైతు బంధు కింద 7,500 కోట్లు, కౌలు రైతులకు మరో 3,000 కోట్లు, రైతు కూలీలకు 16,00 కోట్లు, అన్ని పంటలకు బోనస్ సుమారు 3,000 కోట్లు, అకాల వర్షాలకు గానూ పంట నష్టం సుమారు 11,700 కోట్లు (కేంద్రానికి రాష్ట్రం పంపిన రిపోర్టు) ఈ ఏడాది కాలంలో మొత్తం రూ. 40,800 కోట్లు రైతులకు బాకీ పడ్డారు. మీకు, మీ పార్టీకి రైతుల సంక్షేమం పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. రైతులకు బాకీ పడ్డ రూ. 40,800 కోట్లతో పాటు, ఈ రబీకి ఇవ్వాల్సిన రైతు భరోసా కూడా వెంటనే విడుదల చేసి పండుగ చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.





- ప్రతి జిల్లాలో నార్కోటిక్ కంట్రోల్ సెల్, నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు
- ముఖ్యమంత్రి చేతులమీదుగా ఈగల్ 1972 టోల్ ఫ్రీ నంబర్ ఆవిష్కరణ
- జాయింట్ టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి రవాణా మార్గాలపై దేగకన్ను
- 'మహా సంకల్పం' పేరుతో భారీ అవగాహన సదస్సుల నిర్వహణకు కసరత్తు
- ఐ అండ్ పీఆర్, ఏపీ డ్రోన్ కార్పొరేషన్ల భాగస్వామ్యంతో ప్రచారం
- వచ్చే 6 నెలల్లో గంజాయిని అంతమొందించే దిశగా అన్ని మార్గాలపైనా దృష్టిసారిస్తాం
- సచివాలయంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై జరిగిన మంత్రుల సబ్ కమిటీ భేటీలో హోంమంత్రి వంగలపూడి అనిత

## ఈగల్ పేరుతో యాంటి నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్

అమరావతి,మహానాడు:
గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన యాంటి నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ కు 'ఈగల్' పేరును నిర్ణయించినట్లు హోంమంత్రి వంగపూడి అనిత వెల్లడించారు. అక్రమ, అసాంఘిక, సంఘ విద్రోహ శక్తుల పీచమణిచేలా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఈ పేరును సరిగ్గా సూచించారని హోంమంత్రి పేర్కొన్నారు. అమరావతి సచివా లయంలో బుధవారం జరిగిన మంత్రుల సబ్ కమిటీలో హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. గంజాయి సాగు, సరఫరాపై ఉక్కుపాదం మోపేలా ప్రతి జిల్లాలో నార్కోటిక్ కంట్రోల్ సెల్, నార్కోటిక్ పోలీస్ స్టేషన్‌ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

ప్రజలను చైతన్యపరచి డ్రగ్స్ వాడకాన్నీ పూర్తిగా నిరోధిస్తామని ఆమె స్పష్టం చేశారు. 'మహా సంకల్పం' పేరుతో భారీ అవగాహన సదస్సుల నిర్వహణకు కసరత్తు జరుగుతోందన్నారు. స్లోగన్స్, ప్లెడ్జ్ లతో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి కమిటీల ద్వారా అవగాహన సదస్సుల నిర్వహణకు ప్రణాళిక రచిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలు, గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని యువతను భాగస్వామ్య చేసి పెద్దఎత్తున క్యాంపెయిన్లు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. అవగాహన సదస్సులతో పాటు ఐ అండ్‌పీఆర్, ఏపీ డ్రోన్ కార్పొరేషన్ల భాగ స్వామ్యంతో ప్రచారం కల్పించి ప్రక్షాళన చేపడతామన్నారు.

ముఖ్యమంత్రి చేతులమీదుగా త్వరలోనే 'ఈగల్ 1972' టోల్ ఫ్రీ నంబర్ ఆవిష్కరించు న్నట్లు హోంమంత్రి స్పష్టం చేశారు. ఎక్కడ గంజాయి, డ్రగ్స్ గురించిన సమాచారం తెలియ పరచినా సత్వరమే స్పందించి చర్యలు తీసుకునేలా పటిష్ట వ్యవస్థను రూపొందిస్తున్నామన్నారు. గంజాయి సాగు, సరఫరాపై దేగకన్నేసి నిశితంగా నిఘా పెట్టనున్నట్లు హోంమంత్రి పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ గమ్యస్థానాలను అంతమొంది స్తామన్నారు.

జాయింట్ టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి రవాణా మార్గాలను మట్టుబెడతామన్నారు. అత్యా ధునిక టెక్నాలజీ వినియోగంతో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు అడుగులు వేస్తున్నామన్నారు. జీపీఎస్, ఆర్ఎఫ్ఐడీ, ట్రాకింగ్ సిస్టం, ఏఐ ఆధా రిత సీసీ నిఘా,ఫేసియల్ రికగ్నిషన్, ప్రొఫైలింగ్, సోషల్ మీడియా మానిటరింగ్, డిజిటల్ ఫోరెన్సిక్, సైబర్ ఇంటెలిజెన్స్, ఐటీ టెక్నాలజీని సమర్థ వంతంగా వినియోగించుకోవాలన్నారు.

పోలీస్, జీఏడీ,వైద్య,అటవీశాఖ,జిల్లాలలోని అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుని క్షేత్రస్థాయిలో తుదముట్టించనున్నట్లు చెప్పారు. విద్య, మున్సిపల్, రవాణా, యువజన,గిరిజన శాఖల సహకారంతో ముందుకు వెళతామన్నారు. రాబోయే ఆరు నెలల్లో గంజాయిని అంతమొం దించే దిశగా అన్ని మార్గాలపైనా దృష్టిసారిస్తామని హోంమంత్రి తెలిపారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై జరిగిన మంత్రుల కమిటీ భేటీలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ , వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ , స్త్రీ,శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ మంత్రి సంధ్యారాణి, ఎక్సైజ్, మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర భాగస్వామ్యమయ్యారు.

### విద్యార్థులకు మంచి భోజనం కూడా పెట్టని

## దీన స్థితిలో ఈ ప్రభుత్వం ఉందా?

**ప్రజా ప్రతినిధుల అక్రమ అరెస్టులు దుర్మార్గం**

**మాజీ మంత్రి హరీష్ రావు**

హైదరాబాద్,మహానాడు:
వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న మాగనూరు ZPHS పాఠశాలను సందర్శించడానికి వెళ్తారనే నెపంతో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తో పాటు, బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం దుర్మార్గమైన చర్య. తీవ్రంగా ఖండిస్తున్నాం. పాఠశాలలు సందర్శించడానికి వెళ్తే ప్రభుత్వానికి ఎందుకు అంత భయం? పురుగులన్నం మాకొద్దు అని విద్యార్థులు రోడ్డెక్కి నినదిస్తుంటే చీమ కుట్టినట్లైనా లేదా?

విద్యార్థులకు మంచి భోజనం కూడా పెట్టని దీన స్థితిలో ఈ ప్రభుత్వం ఉందా? అప్రజాస్వామిక విధానాలు విడనాడాలని, అరెస్టు చేసిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితో పాటు, బి ఆర్ ఎస్ నాయకులకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రతిపక్షాల గొంతు నొక్కడం కాదు. ఫుడ్ పాయిజన్ వల్ల ఆసుపత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించండి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోండి.

## రోడ్డెక్కితే ఇక 'టోలు' తీసుడే!

**మొదటి పేజీ తరువాయి..**

కూటమి సర్కారు తీసుకున్న నిర్ణయంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో రోడ్లను బాగుచేయించే బాధ్యతనుంచి తప్పుకున్న ప్రభుత్వం ఆ ఖర్చును ప్రైవేట్ కాంట్రాక్టర్ల దగ్గర్నుంచి రాబట్టేం దుకు ప్రణాళిక సిద్ధం చేసింది. ఇన్నాళ్లుగా కేవలం జాతీయ రహదారుల మీదనే టోల్ గేట్లు ఉండేవి. ఆ రోడ్లమీదుగా వెళ్లే వాహనదారులు మాత్రం టోల్ ఫీజు చెల్లించేవాళ్ళు. కానీ కూటమి సర్కార్ జిల్లా, రాష్ట్ర రహదారులు సైతం ప్రయివేటుకు అప్పగించేసి, అక్కడా టోల్ గేట్లను పెట్టి వసూళ్లకు రంగం సిద్ధం చేసింది. అంటే సదరు రోడ్ల నిర్వహణ. మరమ్మతులన్నీ ఒక ప్రైవేట్ సంస్థకు అప్పగిస్తారు. ఆ ఖర్చును ఆ కాంట్రాక్ట్ సంస్థ టోల్ ఫీజు రూపంలో ప్రజలనుంచి వసూలు చేస్తుందన్నమాట. ఇందులో భాగంగా మొదట విడతగా 18 రోడ్లను ఎంపిక చేసిన ప్రభుత్వం, రెండో విడతగా ఇంకో 88 రోడ్లను ప్రైవేట్ కు అప్పగించేసి టోల్ వసూళ్లకు డోర్లు తెరిచింది. ఇది రానురాను ప్రజలకు భారంగా మారుతుంది. ఆ రోడ్ల మీదుగా వెళ్లే .. కార్లు .. రవాణా వాహనాలు ఆర్టీసీ... ఇంకా ప్రైవేట్ బస్సులు.. కార్ల మీద కూడా టోల్ ఛార్జీ పడుతుంది. ఆ డబ్బు కట్టాక కానీ ఆ రోడ్డు మీదుగా పోలేని పరిస్థితి. దీనివల్ల పేద మధ్యతరగతిపై పెనుభారం పడనుంది . ఆ రూట్లో వెళ్లే బస్సు ఆటో ఛార్జీలు గణనీయంగా పెరుగుతాయి. సరకు రవాణా వాహనాలమీద టోల్ భారం పడడంతో అవి కూడా కిరాయిని పెంచేస్తాయి. దీంతో అంతిమంగా సరుకుల ధరలు పెరుగుతాయి. టోల్ ఫీజుతో కలిపి రవాణా ఛార్జీలు లెక్కేసి కూరగాయలు.. నిత్యావసరాల ధరలను పెంచేస్తారు. ఇంకా ఆర్టీసీ బస్సుల్లో వెళ్లే ప్రయాణికుల టిక్కెట్ల ధరలు సైతం పెరుగుతాయి. ఇలా అన్నిరకాలుగా ప్రజలమీద భారం పడనుంది. వాస్తవానికి రాష్ట్రంలోని రోడ్ల నిర్వహణ బాధ్యత రాష్ట్రప్రభుత్వమే చూడాలి. కానీ ఈ ప్రభుత్వం ఆ బాధ్యతను తప్పించుకుని ప్రైవేటుకు అప్పగించేసి టోల్ ఛార్జీల వసూలు చేసుకునేందుకు అనుమతి ఇస్తోంది. ఇది ప్రభుత్వానికి సులభమే కానీ అంతిమంగా ప్రజలమీద భారం పడుతుంది. చెల్లించలేని భరించలేని ప్రజలు, టోల్‌టాక్స్‌ను అంగీకరిస్తారా? అన్న చర్చ కూటమి శ్రేణుల్లో జరుగుతోంది.



బుధవారం కేంద్ర ఉపరితల రవాణా,జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో ఢిల్లీలోని ఆయన నివాసంలో రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశమయ్యారు.

- రాహుల్ గాంధీకి ఎడమ కన్ను కేసీఆర్.. కుడికన్ను రేవంత్ రెడ్డి
- కేసీఆర్ ఫాంహౌస్ పాలన.. రేవంత్ రెడ్డి ఢిల్లీ పరిపాలన
- ఇందిరమ్మ రాజ్యమంటే.. బీర్లు అమ్ముకోవడం.. భూములు అమ్ముకోవడం
- కాంగ్రెస్ సంవత్సర కాలం పాలన- పనితీరుపై బహిరంగ చర్చకు సిద్ధమా?
- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్

### రేవంత్.. కాళేశ్వరం కాంట్రాక్టరు ఇచ్చిన డొనేషను

## ఎందుకు వాపసు చేయులే?

హైదరాబాద్,మహానాడు:
ఆదానీకి సంబంధించిన డొనేషన్ ను తిరస్కరించామని రేవంత్ రెడ్డి చెబుతుంటే.. ఒప్పందాల గురించి బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలు దుమ్మెత్తిపోసుకుంటున్నాయి. తెలంగాణ ఖజానాతో నిర్మించిన కాళేశ్వరం కుంగడానికి కారకులైన కాంట్రాక్టర్ల నుంచి తీసుకున్న డొనేషన్లను రేవంత్ రెడ్డి ఎందుకు వాపస్ ఇవ్వలేదు? చెరువులను ఆక్రమించి, రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చి కోట్లాది రూపాయల దండుకున్న ఆక్రమణదారులు, బిల్డర్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇచ్చిన డొనేషన్లను తిరిగి ఎందుకు ఇవ్వలేదు? కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విషపూరిత ఆహారం తిని వందలాది మంది విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నా పట్టించుకునే నాథుడే లేదు. తెలంగాణ రాష్ట్రంలో పాలన-పరిపాలన తీరులో కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీలది ఒకే పంథా కొనసాగిస్తూ, కేవలం ప్రజలను నమ్మించేందుకు విమర్శలు-ప్రతివిమర్శలకు పరిమితమవు తున్నాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు.

బీఆర్ఎస్ హయాంలో K-TAX వసూళ్లకు పాల్పడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం R-TAX వసూళ్ల చేస్తోందంటూ ఆరోపణలు గుప్పించారు. రాహుల్ గాంధీకి ఎడమ కన్ను కేసీఆర్ అయితే.. కుడికన్ను రేవంత్ రెడ్డిలా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు.

నాడు మియాపూర్ భూముల వ్యవహారం, మూసీ సుందరీకరణ, ప్రాజెక్టులకు భూసేకరణ, పార్టీ ఫిరాయింపులు, డ్రగ్స్ కేసుల్లో విమర్శలకు మాత్రమే పరిమితమై, ప్రజలను మోసం చేసేలా బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలు కాలం వెల్లదీస్తున్నాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఆలోచన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ పరిపాలన కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. అప్పుడు కేసీఆర్ ఫాంహౌస్ నుంచి పాలన చేస్తే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి పరిపాలన చేస్తున్నారని విమర్శించారు. ఆదానీకి సంబంధించిన డొనేషన్ ను తిరస్కరించామని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాన్ని ఎండగట్టారు. తెలంగాణ రాష్ట్ర ఖజానాతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడానికి కారకులైన కాంట్రాక్టర్ల నుంచి తీసుకున్న డొనేషన్లను రేవంత్ రెడ్డి ఎందుకు వాపస్ ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో చెరువులను ఆక్రమించి, రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చి కోట్లాది రూపాయలు దండుకున్న ఆక్రమణదారులు, బిల్డర్ల నుంచి వచ్చిన విరాళాలను కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ఎందుకు ఇవ్వలేదంటూ ప్రశ్నించారు.



బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మాట్లాడారు. ఈ సందర్భంగా 6 మోసాలు, 66 అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ పార్టీ అసమర్థతను, వైఫల్యాల పాలనపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యమంటే.. బీర్లు అమ్ముకోవడం.. భూములు అమ్ముకోవడం. కూలగొట్టడం.. కొల్లగొట్టడం. దోచుకోవడం.. దాచుకోవడమేనంటూ అభివర్ణించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజాక్షేత్రంలో చర్చకు సిద్ధమా అని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం సకల జనుల సర్వే చేస్తే...నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన అంటున్నది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కాంగ్రెస్ నాయకుల అక్రమాలపై విచారణ జరిపించి, దోషులను జైలుకు తరలిస్తామని చెప్పింది. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో దోషులను వదలిపెట్టేది లేదంటూ ప్రకటించింది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అక్రమాల్లో దొంగలను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని గత సీఎం కేసీఆర్ ప్రకటిస్తే.. కాళేశ్వరం కుంగింది.. కారకులెవ్వరో తెలిసింది.. కాంట్రాక్టర్లను వదలిపెట్టం.. విచారణ జరిపించి మంత్రులు, ముఖ్యమంత్రులెవ్వ రినైనా వదిలిపెట్టమని రేవంత్ రెడ్డి మాట్లాడారు. డ్రగ్స్ మాఫియా, మియాపూర్ భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే తీరును ప్రదర్శిస్తున్నది.

డ్రగ్స్ కేసు, మియాపూర్ భూముల వ్యవహారం, ఓటుకు నోటు కేసుతో సహా అనేక కేసుల్లో విచారణ సంఘాలు నత్తనడకన నడూస్తూ కాలం వెల్లదీస్తూ దాటవేసే ధోరణిలో వెళ్తున్నాయి. రాష్ట్రంలో అప్పులు చేస్తూ ప్రభుత్వాన్ని నడిపించిన కేసీఆర్ పంథాలోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నారు. నాడు కేసీఆర్.. మూసీ సుందరీకరణ చేసి.. ట్యాంక్ బండ్‌ను కొబ్బరినీళ్లలా నింపుతామంటే.. నేడు రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళన చేస్తామంటున్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి, టీడీపీ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేను ఫిరాయించి, కాంగ్రెస్ గుర్తుపై ఎంపీ టిక్కెట్ ఇచ్చింది. పాలన-పరిపాలన పరంగా చూస్తే మొత్తంగా బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలది ఒకే పంథా.

గతంలో లక్ష రూపాయల మేరకు రుణమాఫీ చేస్తామని బీఆర్ఎస్ పార్టీ చెబితే.. రూ. 2 లక్షల రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి ఒట్టు మీద ఒట్టుపెట్టి గట్టెక్కేలా వ్యవహారం నడిపారు. రాష్ట్రంలో ఒక్క గ్రామంలో అయినా కనీసం ఒక్క రైతుకైనా బ్యాంకు నుంచి రుణ విముక్తుడు అయ్యాడని ప్రకటించిన దాఖలాలు లేవు. ప్రజల నుంచి భూసేకరణ విషయంలో బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలది ఒకే తీరు.

కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలు, కుట్రలను ఎండగడుతాం. కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీల బండారాన్ని బట్టబయలు చేస్తాం. 6 మోసాలు, 66 అబద్ధాలతో కాలం వెలిబుచ్చుదామనుకుంటే వదిలిపెట్టే ప్రసక్తేలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం పాలన- పనితీరుపై బహిరంగ చర్చకు సిద్ధమా? స్పష్టం చేయాలి.

## తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐరన్ లెగ్

- డిమాలిషన్ మ్యాన్ గా రేవంత్ రెడ్డి
- ఇంకా 30 శాతం మేర కూడా రుణమాఫీ పూర్తికాలేదు
- తెలంగాణలో రియల్ ఎస్టేట్ పరిస్థితి దారుణం
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఊపర్ శేర్వానీ-అందర్ పరేషానీ
- జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం మేర బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



హైదరాబాద్,మహానాడు:
తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజాస్వామిక ప్రభుత్వం వస్తుందని ఆశించిన ప్రజలకు.. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా మారింది. మార్పు రావాలి.. కాంగ్రెస్ రావాలనే అబద్ధపు నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం మభ్యపెట్టింది. తీరా అధికారంలోకి వచ్చాక ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి అగ్నిగుండంలో పడ్డట్లు మారింది.

కాంగ్రెస్ పార్టీ గతంలో మోసపూరిత, అలవికాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి ప్రభుత్వంలోకి వచ్చింది. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలో అబద్ధపు హామీల పునాదుల మీద కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 6 గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించింది. దేవుళ్ల మీద ప్రమాణం చేసి మరీ కాంగ్రెస్ నాయకులు 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నరు.

మహాలక్ష్మి కింద మహిళలకు రూ. 2500 జాడలేదు. రూ. 500 గ్యాస్ సిలిండర్ అడిగే దిక్కులేదు. ఉచిత బస్సు ప్రయాణం అరకొరగా నడిచినా ఆ భారమంతా మోసేది ఆర్టీసీ కార్పొరేషనే. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ. 3 వేల కోట్ల రూపాయలు ఆర్టీసీకి బకాయిపడింది. రైతు భరోసా కింద రూ. 15 వేలు దేవుడెరుగు. ఉన్న రూ. 10 వేల రైతుబంధు ఊసేలేదు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి నిధులు తప్పితే.. తెలంగాణ రాష్ట్రంలో రైతు భరోసా లేదు.. రైతుబంధు ఊసులేదు.కౌలు రైతులకు రూ. 15 వేలు, రైతు కూలీలకు రూ. 12 వేలు దిక్కులేదు. గృహ జ్యోతి కింద ఉచిత కరెంటు పేరుకు మాత్రమే.. మధ్యతరగతి ప్రజలు కరెంటు బిల్లుల మోతతో ఇబ్బంది పడుతున్న పరిస్థితి. రూ. 2 లక్షల చొప్పున రుణమాఫీ అన్నరు.. రాష్ట్రంలో ఇంకా 30 శాతం మేర కూడా రుణమాఫీ పూర్తికాలేదు. చేయూత కింద వృద్ధులు, వితంతువులకు రూ. 4 వేల చొప్పున పెన్షన్ అమలు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో నేడు తెలంగాణలో రియల్ ఎస్టేట్ పరిస్థితి దారుణంగా మారింది. కనీసం భూమి వైపు చూసేందుకు ప్రజలకు ధైర్యం చాలట్లేదు. తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐరన్ లెగ్ లా మారింది. రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరు. డిమాలిషన్ మ్యాన్ గా రేవంత్ రెడ్డి మారారు. రాష్ట్రంలో రోజుకు నాలుగిండ్లు కూల్చనిదే ఆయన నిద్రపోడు. పార్లమెంటు ఎన్నికల తర్వాత 4 రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. హర్యానాలో 50 శాతం పైగా ఓట్లతో బిజెపి గెలిచింది. మహారాష్ట్రలో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అందని విధంగా స్వతహాగా 134 సీట్లు సాధించి, విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జార?ండ్, జమ్ము కశ్మీర్ లోనూ బిజెపి ఓటుశాతం మెరుగుడింది. 4 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని కలిపి స్వతహాగా కాంగ్రెస్ పార్టీకి 50 సీట్లు కూడా దాటలేదు. కాంగ్రెస్ పార్టీపై, రాహుల్ గాంధీ పట్ల ప్రజల విశ్వాసం పోయింది. కాంగ్రెస్ పార్టీ ఉచిత పథకాల ప్రకటనలన్నీ ఉత్తర ప్రగల్భాలే అని ప్రజలు తిరస్కరించారు.

తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రానున్నది బిజెపి ప్రభుత్వమే. బిజెపి ప్రజలకు చెప్పిందే చేస్తుంది.. చేసేదే చెప్తుందని నిరూపితమైంది. భారతీయ జనతా పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది. డిసెంబరు 15లో కులగణన పూర్తిచేసి జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం మేర బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

మూసీ ప్రక్షాళన జరగాల్సిందే. కాని నిబద్ధతతో వ్యర్థాలను మళ్లించేలా శుద్ధీకరణ పూర్తిచేయాలి. నిర్వాసితులకు సరైన న్యాయం చేసి మూసీ ప్రక్షాళన-సుందరీకరణ చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఊపర్ శేర్వానీ-అందర్ పరేషానీ అన్నట్లుగా ఉంది.

4
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 28, ఆగస్టు 2023 ||

# మైనారిటీ విద్యార్థులకు డిఎస్‌సి-2024కు ఉచిత కోచింగ్

- మైనారిటీల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు
- న్యాయ, మైనారిటి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి,మహానాడు:**

రాష్ట్రంలోని మైనార్టీల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ బద్ధంగా చర్యలు తీసుకోవడమే కాకుండా అమలు చేస్తున్నదని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో డీఎస్‌సి-2024ను కూటమి ప్రభుత్వం నిర్వహించ బోతున్నదని తెలిపారు. ఇందులో భాగంగా డీఎస్‌సికి హాజరయ్యే రాష్ట్రంలోని మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నట్లు తెలిపారు.



మైనారిటీ విద్యార్థులైన ముస్లింలు, క్రైస్తవులు (బి సి-సి ), సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు తది తరులుకు ఉచిత కోచింగ్ ప్రోగ్రామ్‌ను అందించ డానికి అర్హులైన సంస్థలు మరియు అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించినట్లు మంత్రి తెలిపారు. మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా రాష్ట్రంలోని ప్రఖ్యాత ప్రైవేట్ సంస్థలతో ఎంప్యానెల్ చేయడం ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నట్లు వెల్లడించారు.

# కాంగ్రెస్ కరకుగుండెలు కరిగేది ఎన్నడు?

- నాడు గల్లా ఎగరేసిన రైతు-నేడు నేలచూపులు చూస్తున్నాడు
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,మహానాడు:**



యాసంగి పోయి వానాకాలం వచ్చింది. వానాకాలం పోయి-మళ్లీ యాసంగి వచ్చింది. నాడు గల్లా ఎగరేసిన రైతు-నేడు నేలచూపులు చూస్తున్నాడు. నాడు ఆత్మవిశ్వాసంతో అడుగులు వేసిన రైతన్న నేడు ఆత్మన్యూనతతో తండ్లాడు తున్నడు. రుణం తీరక,కొత్త రుణం లేక, అప్పు పుట్టక రైతన్న ఆగమైతుండు.

రైతు భరోసా మీద వేసిన మంత్రివర్గ ఉపసంఘంలో మాత్రం చలనం లేదు. రెండు విడతలుగా రూ.20 వేల కోట్ల రైతుభరోసా ఎగ్గొట్టి రూ.31 వేల కోట్ల రుణమాఫీ అని ప్రకటించి .. రూ.17 వేల కోట్ల రుణమాఫీ చేసి తాంబూలాలు ఇచ్చాం తన్నుక చావండి అంటున్నారు. రూ.15 వేల రైతుభరోసా కోసం రైతులు, కౌలురైతులు ఎదురుచూస్తున్నారు. రూ.12 వేల రైతుభరోసా కోసం రైతు కూలీలు ఎదురుచూస్తున్నారు.

రెండు పంటలకేనా రైతుబంధు ? మూడో పంటకు ఇవ్వరా అని అధికారం కోసం బీరాలు పలికింద్రు. మొదటిపంటకే పెట్టుబడి సాయం దక్కక రైతులు ఎప్పుడిస్తారా అని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎన్ని ఎకరాలకు ఇస్తారో, ఎప్పటినుండి ఇస్తారో, అసలు ఇస్తారో, ఇవ్వరో, ఇప్పటి వరకు స్పష్టత లేదు. రైతు భరోసా సాయం సున్నా. రుణమాఫీ అరసున్నా. రైతు బీమా గుండుసున్నా. కాంగ్రెస్ కరకుగుండెలు కరిగేది ఎన్నడు ? రాష్ట్రంలో రైతన్నల కష్టాలు తీరేది ఎన్నడు ?

# అల్లుడి కోసం.. అదానీ కోసం రేవంత్ రెడ్డి!

- తప్పు ఒప్పుకుని వెనక్కి తగ్గినంత మాత్రాన సీఎం రేవంత్ రెడ్డి కిరీటం ఏమీ పడిపోదు
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,మహానాడు:**

దిలావర్ పూర్ లో రైతుల దెబ్బకు దిగివచ్చిన రేవంత్ రెడ్డి లగచర్లలో కూడా లెంపలేసుకోవాలి. వెంటనే లగచర్లలో.. అల్లుడి కోసం.. ఆదానీ కోసం.. ఇండస్ట్రియల్ కారిడార్ ముసుగులో పెడుతున్న ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలి. అమాయకులైన గిరిజనుల భూములను దొంగచాటుగా బలవంతంగా లాక్కునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించాలి.. అక్కడ శాంతిని నెలకొల్పాలి. ఢిల్లీలో రైతుల సంఘటన శక్తిలో ఉన్న బలం ముందు దేశ ప్రధాని కూడా చివరికి వెనక్కి తగ్గిన చరిత్ర మన కళ్ళ ముందు ఉంది. అనాలోచిత నిర్ణయాలతో మొన్న లగచర్లలో లడాయికి కారణమైన రేవంత్ రెడ్డి.. తన మొండి వైఖరి వల్లే నిన్న నిర్మల్ లో ఇథనాల్ మంటలను రాజేశారు. తలకు మాసిన ఆలోచనలతో రేపు రేవంత్ ఏ జిల్లాలోని.. ఏ పచ్చని పంట పొలాల్లో ఎలాంటి బాంబు పేలుస్తారోననే భయం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరిలో వ్యక్తం అవుతుంది.

ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవడం.. వారి మనోభావాలను గౌరవించడం అనేది పాలకుడి ప్రాథమిక విధి. ఈ విషయాన్ని గుర్తెరిగి వెంటనే నిర్మల్ తరహాలోనే.. సొంత నియోజకవర్గంలో లగచర్ల సమరానికి ఫుల్ స్టాప్ పెట్టాలి. తప్పు ఒప్పుకుని వెనక్కి తగ్గినంత మాత్రాన సీఎం రేవంత్ రెడ్డి కిరీటం ఏమీ పడిపోదు. లేకపోతే జరిగే పరిణామాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది..

# పిల్లల చావులకు ముఖ్యమంత్రి కారణం

- బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్

**హైదరాబాద్,మహానాడు:**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కంటే ముందు పురుగులు, దోడ్డు బియ్యం తో అన్నం పెట్టారు. జెండా మారింది ముఖ్యమంత్రి మారారు. అధికారులు వాళ్లే ఉన్నారు. 49 మంది పిల్లలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చనిపోయారు. ఇంత మంది చనిపోతే ముఖ్యమంత్రి ,మంత్రులు చనిపోయిన ప్రభుత్వంలో చలనం లేదు.



పిల్లల చావులకు కారణం ముఖ్యమంత్రి,కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ చేసిన హత్యలుగా మేము భావిస్తున్నాం. బయటి ఫుడ్ తినడం వాళ్ళ ఫుడ్ పాయిజన్ అయ్యిందని కలెక్టర్,లోకల్ ఎమ్మెల్యే అంటున్నారు. విద్యార్థులు ఏమో మేము బయటకి వెళ్లలేదు. ఎక్కడ ఏమి తినలేదని చెబుతున్నారు. ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ వాళ్ళు ప్రశ్నిస్తే ప్రభుత్వం అప్పుడు స్పందిస్తుంది. గత ప్రభుత్వంలో పెట్టిన ఫుడ్ కూడా పెట్టడం లేదు. విద్యాశాఖ, శాంతి భద్రతలు చూడటానికి మంత్రి లేదు..ముఖ్యమంత్రి వద్ద ఉన్నా ఎందుకు స్పందించడం లేదు?

# శబరిమలలో పోలీసుల ఫోటో షూట్

- విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం : ఏడీజీపీ ఎస్.శ్రీజిత్ నివేదిక

**శబరిమల, మహానాడు:**

శబరిమలలో 18 మెట్లు నుంచి పోలీసుల ఫోటో షూట్ వివాదాస్పద మైంది. ఈ ఘటనకు సంబంధించి సన్నిధానం ప్రత్యేక అధికారిని ఏడీజీపీ



ఎస్.శ్రీజిత్ నివేదిక కోరారు.డ్యూటీ తర్వాత మొదటి బ్యాచ్‌కు చెందిన పోలీసులు 18వ మెట్టు నుండి ఫోటో తీశారు. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో అది వివాదంగా మారింది. ఈ అంశంపై పోలీసులపై విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం వ్యక్తంచేసింది.పవిత్ర పుణ్యక్షేత్రమైన 'సన్నిధానం' వద్ద మొదటి బ్యాచ్ పోలీసు అధికారుల అయ్యప్ప భక్తుల రద్దీ పూర్తయిన నేపథ్యంలో ఆదివారం ఈ సంఘటన జరిగింది.






# ఖాదీ పరిశ్రమ అభివృద్ధికి అధికారులతో కలిసి పనిచేస్తా

- ఆంధ్రప్రదేశ్ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ కస్తూరి కోటేశ్వరరావు చౌదరి

**విజయవాడ,మహానాడు:**

ఖాదీ బోర్డు ద్వారా గ్రామాల్లోని యువతలో చైతన్యం తీసుకొచ్చి ప్రతి ఇంట్లో ఒక ఎంటర్ ప్రెన్యూర్‌ను తయారు చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు (APKVIB) చైర్మన్ కస్తూరి కోటేశ్వరరావు చౌదరి (కే.కే చౌదరి) తెలిపారు.

తుమ్మలపల్లి కళా క్షేత్రంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి సవిత ఆంధ్రప్రదేశ్ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్‌గా కే.కే చౌదరితో బుధవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన నాకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లు అవకాశం కల్పించినందుకు వారికి జీవితాంతంత రుణపడి ఉంటానన్నారు.

పాదయాత్రలో లోకేష్ కు చేదోడు వాదోడుగా ఉంటూ ఎన్ని కష్టాలు వచ్చినా ఇబ్బందులు వచ్చినా కుటుంబానికి కూడా దూరంగా ఉంటూ పనిచేసానన్నారు. ఆయన వెంటే నడిచి, ఆయనలో పని పట్ల ఉన్న మొండితనం, పట్టుదలను దగ్గరగా చూశానని ఇది నా పూర్వ జన్మ సుకృతం అని అన్నారు. ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన పిలుపునందుకొని రాజకీయాలే జీవితంగా 20 సంవత్సరాల క్రితం అడుగుపెట్టానన్నారు.

విద్యార్థుల కోసం అనేక పోరాటాలు చేశామన్నారు. గత పరిపాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా అప్పులు పాలు చేయడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించ లేకపోవడంతో యువత పూర్తిగా నిర్వీర్యం అయిపోయారన్నారు. కూటమి ప్రభుత్వం యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనలో మేము కూడా భాగస్వామ్యం అవుతామన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని నమ్మకంగా పనిచేస్తానన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక ఖాదీ బోర్డు ఉండేలా కృషి చేస్తామని అదేవిధంగా ప్రతి పంచాయతీలో యువతకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు.

రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ.. ప్రతి ఇంటి నుంచి పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ఇందు కోసం ఎంఎస్ఎంఈ, ఖాదీ గ్రామీణ బోర్డు ద్వారా యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు, సబ్సిడీ రుణాలు అందజేయనున్నామన్నారు. రాష్ట్రంలో రాబోయే 5 అయిదేళ్లలో 20 లక్షల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. ఇందుకోసం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ లు రేయింబవళ్లు కష్టపడుతున్నారన్నారు. ఈ పోరాటంలో మంత్రి లోకేశ్ వెంట కేకే చౌదరి వంటి యువకులు నిలిచారన్నారు.

ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పార్టీ కోసం



పనిచేసిన వారికి పదవులు వస్తున్నాయన్నారు. గతంలో నాయకులు చుట్టూ తిరిగితేగాని పదవులు వచ్చేవి కాదని.. ఇది నిజంగా మంచి పరిణామమన్నారు. ఖాదీ బోర్డు ద్వారా ఎంత చేయాలంటే అంత వరకు చేయొచ్చని.. సబ్సిడీల ద్వారా పరిశ్రమలను స్థాపించి యువతకు ఉపాధి కల్పించవచ్చన్నారు. ఈ ప్రభుత్వం రాబోయే 20-30 సంవత్సరాల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉంటే ప్రజలకు మంచి జరిగి, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రపంచంలో ఏపీ నంబర్ వన్‌గా ఉండేలా అందరం కలిసి పని చేద్దామన్నారు.

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ మా వెనుక ఉండబట్టే ఈ పదవులు మాకు వచ్చాయన్నారు. రాబోయే కాలంలో టైలరింగ్‌లో శిక్షణ ఇవ్వడంతోపాటు వారు జీవితాల్లో స్థిరపడే విధంగా కుట్టు మిషన్లు ఇచ్చి మహిళలను ఆదుకుంటామన్నారు. దీని ద్వారా వారు ఉపాధి అవకాశాలు పొందుతారన్నారు. కేకే చౌదరికు వచ్చిన పదవి ద్వారా 10 మందికి ఉపయోగపడే విధంగా పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలన్నారు.

రాష్ట్ర క్రీడలు, రవాణా శాఖ ల మంత్రి ఎమ్. రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మా ప్రాంతానికి చెందిన వ్యక్తికి పదవి దక్కటం ఆనందించదగ్గ విషయమన్నారు. ముఖ్యమంత్రి యువ రక్తానికి పట్టం కడుతున్నారన్నారు. ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి కేకే చౌదరి అని అన్నారు. అంతేకాకుండా మహిళా లోకానికి పదవులు అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో డ్వాక్రా వ్యవస్థను తీసుకొచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. మహిళలు పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రోడ్లు, భవనాల శాఖల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడిన వారికి పదవులు వస్తాయనడానికి గుర్తు కేకే చౌదరికి వచ్చిన పదవే నిదర్శనమన్నారు. గత పాలనలో ఎన్నో కష్టాలు పడ్డాం.. నేడు మీ అందరి కృషితో మేము ఈ స్థాయిలో ఉన్నామన్నారు. గత ప్రభుత్వం ఖాదీ బోర్డును పట్టించుకోక పోవడం వల్ల నాశనం అయ్యిందని... ఇప్పుడు ఖాదీ బోర్డును గాడిలో పెట్టే విధంగా కొత్త చైర్మన్ కృషి చేయాలన్నారు. వారానికి ఒకసారి అయినా ఖాదీని అందరూ ధరించి ఆదరించాలన్నారు. ఈ వృత్తికి అలవాటు పడినవారు వేరే వృత్తి చేయలేరని.. అందుకైనా వాళ్లని ఆదరించాలన్నారు.

ఏపీఎస్ ఆర్టీసీ మాజీ చైర్మన్ వర్ల రామయ్య మాట్లాడుతూ ఏపీ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ గా కేకే చౌదరి సఫలీకృతం కావాలని కోరుకుంటున్నానన్నారు. గతంలో ఖాదీ బోర్డు చైర్మన్ లుగా మంత్రులుగా చేసినవారు కూడా ఈ పదవిని చేపట్టారన్నారు. పాదయాత్రలో మంత్రి లోకేష్ వెన్నంటి ఉన్న వ్యక్తి కేకే చౌదరి అని, చౌదరి చేసే ప్రతి కార్యక్రమం దిగ్విజయం కావాలని కోరుకుంటున్నానన్నారు.

దివ్యాంగుల సంస్థ మాజీ చైర్మన్ జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ కేకే చౌదరికి బాధ్యతలు పెరిగాయన్నారు. విడిపోయిన రాష్ట్రంలో భారీ పరిశ్రమలు తెలంగాణకు వెళ్లి పోయాయన్నారు. రాబోయే కాలంలో 175 నియోజక వర్గాల్లో ఖాదీ బోర్డులు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలన్నారు. మంత్రి లోకేష్ పాదయాత్ర సక్రమ మార్గంలో నడిచేలా కృషి చేసిన వ్యక్తి కేకే చౌదరి అని అన్నారు. ఆయన పడిన కష్టానికి గుర్తు ఈ పదవి అని ఆయనను కొనియాడారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమంలో సీడ్ యాప్ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి, ఏపీ సీడ్స్ చైర్మన్ సుబ్బా రెడ్డి, ఆనం వెంకట రమణా రెడ్డి, పారిశ్రామికవేత్త విశ్వేశ్వరరావు, ఖాదీ బోర్డు సీఈవో రాఘవ నాయక్, డిప్యూటీ డైరెక్టర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతికి సేవచేయాలనే ఆలోచన అందరికీ స్ఫూర్తిదాయకం

- కాలుష్యాన్ని తగ్గించేందుకు సైకిల్ పై ప్రతి రోజూ పార్లమెంట్ కు చేరుకుంటున్న ఎంపీ కలిశెట్టిని అభినందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు

**ఢిల్లీ,మహానాడు:**

దేశ రాజధాని ఢిల్లీ, తన పురాతన సంప్రదాయాలు, ఆధునిక నిర్మాణాలు, మరియు రాజకీయ చింతనలతో ఒక ప్రత్యేకత కలిగిన నగరంగా ప్రసిద్ధి చెందింది. అయితే, ఈ మహానగరం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యలలో కాలుష్యం కూడా ఒకటి. రోజురోజుకు పెరుగుతున్న వాహన రద్దీ, పారిశ్రామిక ఉద్గారాలు, మరియు ఇతర మానవ చర్యల వల్ల ఢిల్లీ నగరం గాలి కాలుష్యంలో అత్యధికంగా ఇబ్బంది పడుతోంది. ఈ పరిస్థితుల మధ్య, కాలుష్యాన్ని తగ్గించేందుకు పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు గారు తీసుకున్న ముందడుగు ప్రాతినిధ్యానికి, ప్రకృతికి సంబంధించి ఒక మంచి సందేశాన్ని అందించింది.



ఢిల్లీ నగరంలో రోజూ పార్లమెంట్ సమావేశాలకు సైకిల్‌పై ప్రయాణం చేసే ఎంపీ అప్పలనాయుడు గారు, ఒక ప్రత్యేకమైన శైలిని అవలంభించారు. ఈ నూతన ఆలోచనకు గౌరవం ప్రకటిస్తూ, నేడు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాని కలిసేందుకు పార్లమెంట్‌కు చేరుకున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణ రాజు పార్లమెంట్ ఆవరణలో ఎంపీ అప్పలనాయుడు ని అభినందించారు.

కాలుష్యాన్ని తగ్గించేందుకు అతను చేసిన ఈ ప్రయత్నం సామాన్య ప్రజలకు మాత్రమే కాకుండా, ఇతర ప్రజా ప్రతినిధులకు, నడివీధిలో ప్రతి పౌరుడికి స్ఫూర్తి నిలుస్తోంది. ఇది మనకు ప్రకృతి పట్ల, మన చుట్టూ ఉన్న పర్యావరణం పట్ల ఉన్న బాధ్యతను గుర్తు చేస్తుంది. ఈ సందర్భంలో, దేశ రాజకీయాలలో భాగస్వామ్యంగా ఉండి ప్రకృతికి సేవచేయాలనే ఆలోచన అందరికీ స్ఫూర్తిదాయకం. కేవలం అభినందనలకే కాకుండా, ఈ ప్రయత్నం దేశవ్యాప్తంగా ప్రజల అభిరుచిని మార్చే పునాది కావాలి.

"ఒక వ్యక్తి మార్పు, సమాజం మార్పు" అనే భావనకు ఎంపీ అప్పలనాయుడు సైకిల్ ప్రయాణం ఒక చక్కని ఉదాహరణగా నిలుస్తుంది.

# రాజును కొట్టిన ఎవరా ముగ్గురు?



- రఘురామ కస్టోడియల్ టార్చర్ ఎపిసోడ్
- రాజు గుండెపై కూర్చుని హింసించిన ఆ 'తులసి'దళం ఎవరు?
- ఇప్పుడు గుడివాడలో చక్రం తిప్పుతున్న ఘనుడు
- తనను సిఐడి కస్టడిలో ముగ్గురు వ్యక్తులు ముసుగులు వేసుకుని వచ్చి కొట్టారన్న రఘురామ
- సునీల్ దన్నుతో అడ్డుగోలుగా సంపాదించిన ఆ ముగ్గురు

**(సుబ్బు)**

గుంటూరు సీఐడీ ఆఫీసులో తనను చిత్రహింసలు పెట్టిన ఆ నలుగురిలో ఒకరి పేరును రఘురామ ఈ రోజు రివీల్ చేశారు. రఘురామ రివీల్ చేసిన వారిలో ఒకరు తులసి కాగా, మిగిలిన ఇద్దరు గౌరీ శంకర్, చంద్రశేఖర్. తులసి, గౌరిశంకర్, చంద్రశేఖర్ ఈ ముగ్గురు అప్పటి సిఐడి చీఫ్ సునీల్ కుమార్ కు అత్యంత సన్నిహితులు. సునీల్ కుమార్ సహకారంతో ఆర్థికంగా ముగ్గురు బాగా స్థిరపడ్డారన్న ప్రచారం లేకపోలేదు.

సునీల్ కుమార్ సెటిల్మెంట్లు చక్కబెట్టడంలో, వీరి ముగ్గురే కీలకంగా వ్యవహరించారు. తప్పుడు కేసులతో బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి కొన్ని వ్యాపారాలను సదరు ముగ్గురు వ్యక్తుల పరం చేయడంలో సునీల్ కుమార్ గణనీయమైన పాత్ర పోషించారు.

## ఎవరా తులసి? ఏమా కథ?

కాగా తానుగుంటూరు సీఐడీ ఆఫీసు నిర్బంధంలో ఉన్నప్పుడు ముగ్గురు తనను చిత్రహింసలు పెడితే, ఒకరు తనను కొట్టిన దృశ్యాలను వీడియో తీశారని రఘురామకృష్ణంరాజు వెల్లడించారు. అందులో భారీ కాయుడైన తులసి, తన గుండెపై కూర్చుని తనకు ఊపిరాడకుండా హింసించారన్నది రాజు ఆవేదన. అప్పటికే గుండె ఆపరేషన్ చేయిం చుకున్న తనకు, ఊపిరి ఆడలేదని రాజు గతాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం అదే తులసి.. గుడివాడ టీడీపీ ఎమ్మెల్యేకు కుడిభుజంగా వ్యవహరిస్తూ, షాడో ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకున్నారన్నది బహిరంగ రహస్యమేనంటున్నారు.

## ఎక్కడ బెడిసి కొట్టింది?

ఒక ఎన్.ఆర్.ఐ. వ్యవహారంలో సెటిల్మెంట్ కోసం అతనిపై లుక్ అవుట్ నోటీసులు జారీచేసి, ఇక్కడ ఉన్న అతని కుటుంబసభ్యులు సునీల్ అండ్ కో (ముగ్గురు) తీవ్రంగా వేదింపులకు గురిచేసింది. దీనితో ఆ ఎన్.ఆర్.ఐ. అప్పటి గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానిని ఆశ్రయించారు. అప్పటికే తులసి సునీల్ కుమార్ తో సన్నిహితంగా ఉంటూ, వెనిగండ్ల రాము వ్యవహారాలను చక్కబెడుతున్నారు. ఇప్పటికీ బంధం కొనసాగుతోందన్నది బహిరంగ రహస్యమే అంటున్నారు. రాము సతీమణికి సునీల్ దగ్గరి బంధువన్న ప్రచారం కూడా లేకపోలేదు.

దీనితో కొడాలి నాని ఎన్.ఆర్.ఐ. వ్యవహారాన్ని జగన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ వ్యవహారాన్ని పరిశీలించిన జగన్.. సునీల్ ను సిఐడి ఛీఫ్ గా తప్పించడం జరిగింది.

అదీకాక.. ఒంగోలులో ఎమ్మెల్యే కరణం బలరామ్ బంధువైన, కెబి రెస్టారెంట్ యజమాని వీరయ్యను.. సునీల్ ఏర్పాటుచేసిన సంస్థ సభ్యులు బెదిరించడం ప్రారంభించారు. దాదాపు పదిసార్లు బార్‌లోకి వెళ్లి బీభత్సం సృష్టించారు. సంస్థకు చందాలివ్వాలని బెదిరించారు. బార్‌లోని కంప్యూటర్లు ఎత్తికెళ్లి భయానక వాతావరణం సృష్టించారు.

నాటి ఎంపి నందిగం కుటుంబసభ్యులు రంగంలోకి తాము ఈ వ్యవహారాన్ని సెటిల్ చేస్తామన్నారు. విషయం తెలిసిన నాటి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే కరణం బలరాం, కరణం వెంకటేష్ నేరుగా తాడేపల్లికి వెళ్లి, జగన్ కార్యదర్శి ధనంజయరెడ్డి వద్ద పంచాయితీ పెట్టారు. తమ వారిపైనే జులుం చేస్తున్నారని, తెగబడి చందాలు వసూలు చేస్తే ఎలా సహించాలని అగ్గిరాముల్లయ్యారు. దీన్ని సీరియస్‌గా తీసుకోకపోతే తాను ఎక్కడికైనా వెళతానని కరణం బలరామ్ హెచ్చరించారు. అసలు తన నియోజకవర్గంలో తనకు తెలియకుండా ఇంత దౌర్జన్యం చేస్తే తాను చూస్తూ ఊరుకోలేనని బాలినేని స్పష్టం చేశారు. దానితో దిద్దుబాటుకు దిగిన ధనంజయరెడ్డి, ఈ వ్యవహారాన్ని జగన్ దృష్టికి తీసుకువెళ్లారట. ఈ ఫిర్యాదు చేసిన మరుటిరోజునే సునీల్ సీఐడీ నుంచి బదిలీ కావడం విశేషం.

సిఐడి ఛీఫ్‌గా సునీల్‌ను తప్పించడంతో, ఆ ముగ్గురు ఉక్కిరి బిక్కిరి అయ్యారు. తులసి వెనిగండ్ల రాము దగ్గర ఉండిపోయి గుడివాడకు పరిమితమయ్యారుః

ఇక రెండవ వ్యక్తి గౌరీ శంకర్ .. గౌరీశంకర్ అనే వ్యక్తి లోకేష్ పై సిఐడి లో తప్పుడు కేసు పెట్టిన వ్యక్తి. ఈ నేపధ్యంలో లోకేష్ కు సన్నిహితంగా ఉండే వ్యక్తులను పట్టుకుని, తనను బెదిరించి కేసు పెట్టించారని నమ్మబలికే వైసిపికి చెందిన కొంత సమాచారం ఇస్తాను అని చెప్పి లోకేష్ టీం గుడ్ బుక్స్ లో చేరిపోయారు. అయితే ఈ గౌరీ శంకర్ ప్రస్తుతం వి డిజిటల్ అనే కేబుల్ రన్ చేస్తున్నారు.

ఈ వి డిజిటల్ కేబుల్ విశాఖపట్టణానికి చెందిన భార్యా భర్తలది. సునీల్ కుమార్ సహకారంతో వి డిజిటల్ యజమానులైన భార్యాభర్తలపై తప్పుడు కేసులు పెట్టి, బెదిరించి మరి ఆ కేబుల్ వ్యాపారాన్ని గౌరిశంకర్ హస్తగతం చేసుకున్నారు.

మరో వ్యక్తి చంద్రశేఖర్ గురించి పూర్తి సమాచారం తెలియాల్సిఉంది

జనం గుండె చప్పుడు

# మహానాడు

5

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 28, ఆగస్టు 2023

## జర్నలిస్టు శివారెడ్డిపై కేసును వెంటనే ఉపసంహరించుకోవాలి

- తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం డిమాండ్

**హైదరాబాద్,మహానాడు:** ఇటీవల కాలంలో రాష్ట్రంలో మీడియాపై సంస్థలు, జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం భావ ప్రకటన స్వేచ్ఛకు విరుద్ధమని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు అభిప్రాయ పడ్డారు. వార్తలు రాసే, ప్రసారం చేసే జర్నలిస్టులపై ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు కేసులు పెట్టించడం సరైంది కాదని, ప్రసారమైన వార్త పట్ల ఏవైనా సందేహాలు ఉన్న, తప్పుడు వార్తగా భావిస్తే ఖండించాలి తప్ప పోలీస్ కేసులు పెట్టడం ఎంత మాత్రం సమంజసం కాదని వారు పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో అనేక చోట్ల జర్నలిస్టులపై ఈ తరహా కేసులు నమోదవడం పట్ల తెలంగాణ జర్నలిస్టు సమాజం ఆందోళన చెందు తుందని, తాజాగా సీనియర్ జర్నలిస్టు శివారెడ్డి పై ములుగు జిల్లాలో కేసునమోదు కావడాన్ని టి యు డబ్ల్యు జే తీవ్రంగా ఖండిస్తున్నది. సిగ్నల్ టివి జర్నలిస్టు శివారెడ్డి పై ములుగు జిల్లా పస్రా పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసును ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూని యన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎ.రమణ కుమార్ లు డిమాండ్ చేశారు.ఇక ముందు కూడా ఇలాంటి తప్పుడు కేసులు పెట్టకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.



బంటుమిల్లిలో పంచకర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఉపసభాపతి బూరగడ్డ వేదవ్యాస్



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ (Mr.Reuven Azar).




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ కేడర్‌లోని 2023 ౼ 2024 బ్యాచ్‌ల ట్రైనీ IPS అధికారులు.



భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) బి.ఎల్. సంతోష్‌తో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారాహి డిక్లరేషన్ ప్రతిని అందజేశారు.



హోంమంత్రి వంగలపూడి అనితతో ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ , ఏపీ టిడ్కో ఎండీ సునీల్ కుమార్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో సమావేశమయ్యారు. 40వేలకు మించి నివాసముండే టిడ్కో గృహాల సమీపంలో పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని హోంమంత్రికి వినతిపత్రం సమర్పించారు. 10వేల మంది నివసించే టిడ్కో గృహాల పరిధిలో పోలీస్ అవుట్ పోస్టులు పెట్టాలని కోరారు. అసాంఘీక కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా అన్ని ఎన్టీఆర్ కాలనీలలో సీసీటీవీలను ఏర్పాటు చేసి నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన హోంమంత్రి అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుని పరిశీలించి సత్వరమే తదనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు.





ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, డిప్యూటీస్పీకర్ రఘురామ కృష్ణం రాజు, పార్లమెంట్ భవనంలో భారత మాజీ ప్రధానమంత్రి హెచ్.డి. దేవేగౌడ, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ , ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యదర్శి ప్రసన్న కుమార్ సూర్యదేవర కూడా ఉన్నారు.

## స్కిల్ సెన్సస్ నిరుద్యోగులకు ఉపయోగకరంగా ఉండాలి!

- ప్రి ఎసెస్ మెంట్‌తో పాటు అర్హతలను ఇంటిగ్రేట్ చేయాలి
- స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష



**అమరావతి, మహానాడు:** స్కిల్ సెన్సస్ అంతిమంగా నిరుద్యోగ యువతకు ఉపయోగ కరంగా ఉండాలని, యువతకు ఉద్యోగాల కల్పనే సెన్సస్ అంతిమ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఎసెస్ మెంట్ చేయకుండా కేవలం సెన్సస్ వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదని, ప్రి ఎసెస్ మెంట్ కూడా వేగంగా పూర్తిచేయాలని అన్నారు. సెన్సస్ తోపాటే యువత, విద్యార్థుల అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లను కూడా ఇంటిగ్రేట్ చేయాలని, దీనివల్ల వారికి ఉద్యోగావకాశాలు మెరుగవుతాయని తెలిపారు.

బేసిక్ ఎసెస్ మెంట్ చేయడానికి ఇన్ఫోసిస్ సంస్థ అంగీకరించినట్టు అధికారులు చెప్పారు. ఎన్యుమరేషన్ సమయంలో ఇళ్లవద్ద అందుబాటులో లేనివారు యాప్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించినట్టు వారు తెలిపారు. సెన్సస్ పూర్తయిన తర్వాత జె.పాల్ సంస్థ ద్వారా ఎనలిటిక్స్ కూడా త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి సూచించారు. స్కిల్ సెన్సస్ తర్వాత పూర్తిస్థాయి సమాచారాన్ని వివిధ పరిశ్రమలు, సంస్థలకు అందుబాటులోకి తెస్తే వారికి అవసరమైన వారిని రిక్రూట్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. రాష్ట్రానికి పెద్దఎత్తున తరలివస్తున్న కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి వారికి ఏవిధమైన సిబ్బంది అవసరమో తెలుసుకోవాలని, సంబంధిత అర్హతలుగల అభ్యర్థుల సమాచారాన్ని వారికి అందుబాటులో ఉంచాలన్నారు. సెన్సస్ డాటాను లింక్డ్ ఇన్, నౌకరీ. కామ్, జాబ్ ఎక్స్ తదితర సంస్థలకు అనుసంధానిస్తే ఆయా ఏజన్సీల ద్వారా కూడా ఉద్యోగావకాశాలు లభిస్తాయమని మంత్రి తెలిపారు. ఉద్యోగార్థుల ఖచ్చితమైన సమాచారం కోసం పిఎఫ్, ఈఎస్ఐ, జిఎస్ టి వంటి శాఖల సమాచారాన్ని కూడా ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. స్కిల్ డెవలప్ స్పెషల్ ప్రాజెక్టులపై మంత్రి సమీక్షించారు.

ట్రైన్ అండ్ హైర్ ప్రాతిపదికన వివిధ యూనివర్సిటీల్లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా శిక్షణ ఇచ్చేందుకు ఐబిఎం, మైక్రోసాఫ్ట్ కంపెనీలు అంగీకారం తెలిపినట్లు అధికారులు తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ (న్యాక్) ఆధ్వర్యాన అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుచేసి, నిర్మాణ రంగ కార్మికులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు.

దీనిపై ఇప్పటికే ఎల్ అండ్ టి సంస్థతో చర్చలు జరుపుతున్నట్టు అధికారులు వివరించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో పెద్దఎత్తున నిర్మాణ కార్యకలాపాలు జరగనున్నందున నిర్మాణరంగానికి సంబంధించిన కంపెనీలను రప్పించి శిక్షణ ఇప్పించాలని మంత్రి సూచించారు. ఓంక్యాప్ ద్వారా విదేశాల్లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో యువతకు శిక్షణ ఇవ్వాలని అన్నారు. ముఖ్యంగా జర్మనీలో నర్సింగ్ స్టాఫ్ కు డిమాండ్ ఉన్నందున ఆ లాంగ్వేజ్ లో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో విద్యార్థులకు శిక్షణ ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాలసీకి లోబడి అమరావతిలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు కూడా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్కిల్ డెవలప్ మెంట్ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండి జి.గణేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్లు జి. అనిల్ కుమార్, కె. రఘు, అసిస్టెంట్ మేనేజర్ మోహన్ ఇమ్మని తదితరులు పాల్గొన్నారు.

## మీరు సహకరిస్తే జల్ జీవన్ మిషన్ సమర్థవంతంగా పూర్తిచేస్తాం..

మొదటి పేజీ తరువాయి..

కలిసి రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర పెద్దల ముందు ఉంచిన పవన్ కళ్యాణ్ బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కీలకమైన అంశాలను ప్రధాని మోదీ కి వివరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ప్రధాన మంత్రి తో మాట్లాడుతూ "జల్ జీవన్ మిషన్ ద్వారా గత ప్రభుత్వంలో పూర్తయిన పనుల్లో ఏ మాత్రం ప్రయోజనం లేదు. పనుల కోసం ఖర్చు చేసిన నిధులు సైతం పథక లక్ష్యాలకు దూరంగా ఉన్నాయి. దీనివల్ల ఎవరికీ ఎలాంటి ప్రయోజనం అందలేదు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతంలో చేసిన పథకం పనులను తగిన విధంగా ఉపయోగించుకొని, జల్ జీవన్ మిషన్ ఆశయాలకు తగినట్లుగా కొత్తగా పనుల్ని మొదలుపెట్టేందుకు సంపూర్ణ డీపీఆర్ ను తయారు చేసింది. పథకం ద్వారా గ్రామీణులందరికీ 24 గంటల స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా, ఎలా ముందుకు వెళ్లాలనే పూర్తి ప్రణాళికతో దీన్ని రూపొందించాం. దీన్ని అమలు చేసేందుకు అవసరమైన అదనపు నిధులను కేంద్రం సానుకూల దృక్పథంతో మంజూరు చేయాలని కోరుతున్నాం. దీనివల్ల రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు నీటి సమస్య లేకుండా చూడాలనేది మా ఆశయం" అని విజ్ఞప్తి చేశారు.



శంషాబాద్‌లోని జిఎంఆర్ అరీనా కళ్యాణవేదికగా జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు జగదీశ్వర్ రెడ్డి, రజిత దంపతుల కూతురు రుత్విక రెడ్డి, అభిజిత్ రెడ్డిల వివాహ మహోత్సవానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు హాజరయ్యారు. వధూవరులకు పుష్పగుచ్ఛాన్ని అందించి, శుభాకాంక్షలు తెలిపి వారిని నిండు మనసుతో ఆశీర్వదించారు.

## దటీజ్... 'పవర్ స్టార్'!

- ఢిల్లీ వేదికగా 'ఏపీ' ప్రయోజనాలకు డిప్యూటీ సీఎం అడుగులు
- అర్ధగంటసేపు భేటీలో 'పవన్' భుజంతట్టిన మోదీ
- మహారాష్ట్రలో ఎన్డీఏ గెలుపు 'ఆంధీ' ప్రభంజనమన్న ప్రధాని ప్రశంసలు
- రెండ్రోజుల పర్యటనలో కేంద్రమంత్రులతో వరుసగా చర్చలు.. వినతులు
- పవన్ కళ్యాణ్ అడిగిందే తడవుగా ఏపీకి ప్రాజెక్టులు, నిధులకు 'కేంద్రం' మొగ్గు
- పవన్ కలిసిన మరునాడే ఏపీ పర్యాటకానికి నిధుల వరద
- రూ.113.751 కోట్లు విడుదల చేసిన కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్
- గడచిన ఐదేళ్లలో జగన్ ఢిల్లీ టూర్లు కేసుల మాఫీకే సరిపోయింది..
- ఆనాటి సీఎం రాష్ట్ర ప్రయోజనాలపై ఢిల్లీలో ఏనాడూ చర్చించింది లేదంటున్న విశ్లేషకులు
- జనసేనాని పవన్ కళ్యాణ్ చొరవను ప్రసంసిస్తున్న జాతీయ మీడియా
- 'పవన్' ఢిల్లీ టూర్ ను ఆసక్తికరంగా అనుసరించిన నెటిజన్లు







**అమరావతి, మహానాడు:** దేశవ్యాప్తంగా అందరి కళ్ళు ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ వైపే చూస్తున్నాయి. మహారాష్ట్రలో విజయం తరువాత బీజేపీ కొత్త వ్యూహాలకు పదును పెట్టే సమయాన ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఢిల్లీలో అడుగుపెట్టడం సరికొత్త ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈక్రమంలోనే ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ ఢిల్లీలో ప్రధాని మోదీతో ప్రత్యేకంగా సమావేశమై సుమారు అర్ధగంటకు పైగానే చర్చించారు. ఎన్డీఏ భవిష్యత్ రాజకీయ వ్యూహాల్లో పవన్ పాత్ర కీలకం కానుందనే అంచనాలతో ఈ భేటీ ఆసక్తిని పెంచుతోంది. రాష్ట్ర ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకుని ఢిల్లీ పర్యటించిన పవన్ కృషిని విశ్లేషకులు, మేధావులు ప్రశంసిస్తున్నారు. ఈ సందర్భంలో గత పాలకుల ఐదేళ్ళ పాలనలో అప్పటి సీఎం ఢిల్లీ వెళ్ళిన ప్రతిసారి రాష్ట్ర ప్రయోజనాలను పక్కనబెట్టి... వ్యక్తిగత ప్రయోజనాలకే సమయాన్ని కేటాయించినట్టు గుర్తుచేసుకోవడం గమనార్హం.

### భుజం తట్టి ప్రశంసించిన మోదీ

మరోవైపు మోదీ ఏపీ అభివృద్ధి ముఖచిత్రం మార్చేందుకు పవన్ కళ్యాణ్ చొరవను అభినందిస్తూ భుజం తట్టారు. మహారాష్ట్రలో ఎన్డీఏ మహాయుతి గెలుపు 'పవన్' ప్రభంజనంతోనే సాధ్యమైందని.. సూపర్ ఆంధీ ప్రభావాన్ని మరోమారు దేశం మొత్తం చూసిందన్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం అన్ని రకాలుగా అండగా ఉంటుందని మోదీ స్వయంగా పవన్ కి హామినివ్వడం గమనార్హం.

### సంతృప్తికరంగా రెండ్రోజుల ఢిల్లీ టూర్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటన బిజీగా చాలా అర్థవంతంగా జరిగింది. రెండు రోజుల పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో పవన్ సమావేశమయ్యారు. ఏపీకి సంబంధించిన అంశాల పైన చర్చలు చేశారు. పర్యాటకం, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులకు పలు విజ్ఞాపనలు అందజేశారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్ష నేతగా పవన్ కు కేంద్రం మంత్రుల నుంచి సానుకూల స్పందన కనిపించింది. పవన్ అభ్యర్ధనల పైన కేంద్ర మంత్రులు పలు అంశాలపై వెంటనే స్పందించి ఆమోదం తెలిపారు. గ్రామీణ రోడ్ల అభివృద్ధికి చేయూతనివ్వాలని, జలజీవన్ మిషన్ గడువు పొడిగించాలని, ఏపీలో పర్యాటకాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉపరాష్ట్ర పతి జగదీప్ ధన్‌ఖడ్‌తోనూ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు.

తొలిరోజు పర్యటనలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ శెకావత్ దృష్టికి పవన్ కళ్యాణ్ ఏడు అంశాలను తీసుకెళ్లారు. కేంద్ర పర్యాటక శాఖ 'స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్ క్యాపిటల్ ఇన్వెస్టిమెంట్ ప్యాకేజీ కింద రాష్ట్రం ప్రతిపాదించిన గండికోట, అఖండ గోదావరి, సూర్యలంక బీచ్‌లకు 250 కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరారు. అరకు, లంబసింగిల్లో ఎకో టూరిజం, ఎడ్వెంచర్ కేటగిరీలోకి వచ్చే పర్యాటక ప్రాజెక్టులు అభివృద్ధి చేయాలన్నారు.

గోదావరి బ్యాక్ వాటర్‌లో హౌస్‌బోట్లు, నది తీరంలో చక్కటి వసతి ఏర్పాట్లతో కోనసీమ అభివృద్ధికి చేయూతనివ్వాలన్నారు.ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలాన్ని ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ 'ప్రసాద్' పథకంలో అరసవల్లి, మంగళగిరి ఆలయాలను చేర్చాలని విజ్ఞప్తి చేశారు. అమరా వతిలో నిర్మించతలపెట్టిన అత్యాధునిక పర్యాటక భవన్‌కు కేంద్ర పర్యాటక శాఖ ఎంవోటీగా 80 కోట్లు విడుదల చేయాలన్నారు.

కేంద్ర ప్రభుత్వ గ్లోబల్ పర్యాటక మార్కెటింగ్‌లో ఏపీని తప్పనిసరిగా ప్రమోట్ చేయాలని కోరారు. పర్యాటక రంగంలో విద్యార్థులకు నైపుణ్యాలను అందించేలా జాతీయ పర్యాటక విశ్వవిద్యాలయాన్ని ఏపీలో నెలకొల్పాలని వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో బ్లూఫాగ్ బీచ్‌లు పెంచడానికి కేంద్రం నిధులిచ్చి సహకరించాలని కోరారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్‌పాటిల్‌ను కలిసి ఏపీలో జల్‌జీవన్ మిషన్ పథకం అమలు కాలాన్ని 2027 వరకు పొడిగించాలని కోరారు. 2019-24 మధ్య అందించిన కనెక్షన్లలో కుళాయిల సామర్థ్యం, నీటి నాణ్యత అంశంలో ఇటీవల సర్వే నిర్వహించినట్టు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 29.79 లక్షల కుటుంబాలకు కుళాయి కనెక్షన్లు అందలేదని, 2.27 లక్షల పంపులు పని చేయడం లేదని గుర్తించినట్టు చెప్పారు.

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం వల్ల ఈ పథకంలో 2 వేల కోట్ల రూపాయలే ఏపీ వాడుకుందని, ఇంకా 16 వేల కోట్లు వాడుకోవాల్సి ఉందన్నారు. ఆ నిధులు ఉపయోగించుకోవడానికి సహకరించాలని కోరారు. తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన పవన్ ఏపీలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ నుంచి తీసుకునే రుణంలో వెసులుబాట్లు కల్పించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు.

ఏఐఐబీ నుంచి తీసుకున్న రుణానికి ప్రాజెక్టు గడువును రహదారి ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు ఇచ్చిన గడువును 2026 డిసెంబర్ వరకు పొడిగించాలని కోరారు. ఇందుకోసం బిల్లులు రీయింబర్స్‌మెంట్ పద్ధతిలో కాకుండా ముందుగానే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఏఐఐబీ గతంలో ఒప్పుకున్న ప్రకారం 3 వేల 834.52 కోట్ల రూపాయలు మంజూరు చేసేలా చూడాలని



విన్నవించారు.

### లాతూరు నుంచి తిరుపతికి రైలు

పిఠాపురంలో రైల్వే లెవెల్ క్రాసింగ్ స్థానంలో ఆర్వోబీని ప్రధానమంత్రి గతిశక్తి కార్యక్రమం ద్వారా మంజూరు చేయాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి కోరారు. పిఠాపురంలోని శ్రీపాద వల్లభస్వామి దేవాలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం నాందేడ్ - సంబల్పూర్ నాగావళి ఎక్స్‌ప్రెస్, నాందేడ్- విశాఖపట్నం సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం- సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్, ఏపీ ఎక్స్‌ప్రెస్‌లకు పిఠాపురంలో హాల్ట్ ఇవ్వాలని కోరారు. ఇటీవల ఎన్నికల ప్రచారంలో మహారాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా లాతూరు నుంచి తిరుపతికి రైలు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.



### 2021 నుంచి నిధులు అందలేదు

జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రెయిన్లు, అంగన్‌వాడీ, వ్యవసాయ ఉత్పత్తుల గిడ్డంగులు, మహిళా స్వయం సహాయక సంఘాల భవనాలకు అంచనా వ్యయం నిధులను పెంచాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు పవన్ విజ్ఞప్తి చేశారు. గ్రామీణ సడక్ యోజన కింద గ్రామాల్లోని అంతర్గత దారులు కూడా బాగు చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. 100 జనాభా దాటిన గ్రామాలకు సైతం అనుసంధాన రోడ్లు వేసుకునేందుకు పథకంలో చోటు కల్పించాలన్నారు. రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ ప్రోగ్రాం కింద కేంద్రం నుంచి రాష్ట్రానికి 2021 నుంచి నిధులు అందలేదని, వాటిని వెంటనే విడుదల చేయాలని కేంద్ర పంచాయతీరాజ్ మంత్రి రాజీవ్‌రంజన్‌సింగ్‌ను పవన్ కోరారు.

### రూ.113.751 కోట్లు విడుదలకు కేంద్ర ఉత్తర్వులు

ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక అభివృద్ధికి నూతనోత్తేజం వచ్చింది. తొలిరోజు ఢిల్లీ టూర్ లో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ను కలిసిన పవన్ కళ్యాణ్ 'సాస్కి - 2024-25(స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్మెంట్)' పై విజ్ఞాపన పత్రం అందించారు.

దీనిపై వెంటనే స్పందించిన మంత్రి షెకావత్ ఏపీ పర్యాటక రంగానికి ఊతమిస్తూ 'సాస్కి' పథకానికి తొలి విడతగా రూ. 113.751 కోట్లు (66శాతం) విడుదల చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పవన్ అడిగిందే తడవుగా కేంద్రమంత్రులు ఏపీ రాష్ట్ర ప్రయోజనాలు నెరవేర్చడం శుభపరిణామం. ఈక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ చొరవను అభినందిస్తూ సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

06

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 28, ఆగస్టు 2023 ||





**తిరుపతి,మహానాడు:** నారావారి పల్లె నందు సోదరుడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కర్మ క్రియలలో పాల్గొనడానికి బుధవారం సాయంత్రం 6.35 గం.లకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సాదర స్వాగతం లభించింది. టీటీడీ ఈవో శ్యామల రావు, జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ సివి ఎస్వో శ్రీధర్, అదనపు ఈఓ సి.హెచ్ వెంకయ్య చౌదరి, శ్రీకాళహస్తి, సత్యవేడు, తిరుపతి, నగరి ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, కోనేటి ఆదిమూలం, ఆరని శ్రీనివాసులు, భాను ప్రకాష్, ఎంఎల్ఏ థామస్, ఎంఎల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి నారా లోకేష్ ఉన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేణిగుంట విమానాశ్రయం నుండి నారావారి పల్లెకు రోడ్డు మార్గాన బయలుదేరారు.

# న్యూయార్క్ గ్లామర్ బాయ్ జగన్ చర్యలతో ప్రజలపై పెనుభారం!

- విద్యుత్ కొనుగోళ్లలో జగన్‌కి లంచం ముట్టినట్లు గుర్తించిన అమెరికా ఎఫ్‌బీఐ
- అవినీతిలో జగన్ కి మించిన మరో వ్యక్తి లేడని తేల్చిన ఎఫ్‌బీఐ
- జ్యూరీ ట్రైల్ బై డిమాండ్ ప్రకారం ఒక సంవత్సరంలో జగన్ భాగోతం బట్టబయలు
- చంద్రబాబు తప్పు చేశారని నాడు ప్రెస్ మీట్ పెట్టిన విజయ్ సాయిరెడ్డి, శ్రీకాంత్, అజెయ్ కళ్ళెంలు.. చంద్రబాబుకు క్షమాపణలు చెప్పాలి
- అనంతపూర్‌లో సోలార్ పార్క్ చేసిన పీపీఏల్లో అన్ని రాష్ట్రాలు కొన్న రేటుకంటే తక్కువ రేటుకి కొన్నాం.. ఇందులో ఎక్కడ తప్పు జరిగిందో విజయ్ సాయిరెడ్డి చెప్పాలి
- ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకట రమణా రెడ్డి డిమాండ్

**మంగళగిరి, మహానాడు:** అవినీతిలో జగన్ రెడ్డికి మించిన రారాజు లేడని.. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంలో జగన్ రెడ్డికి రూ.1,750 కోట్ల లంచం ముట్టినట్లు అమెరికా ఎఫ్‌బీఐ తేల్చిందని.. ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకట రమణా రెడ్డి అన్నారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

యునైటెడ్ స్టేట్ డిస్ట్రిక్ట్ కోర్ట్, ఈస్ట్రన్ డిస్ట్రిక్ట కోర్ట్ అఫ్ న్యూయార్క్ లో ఫైల్ అయిన Case 1-24CIV8080లో ఏపీ ప్రభుత్వంలో పెద్ద పెద్ద వ్యక్తులు, ఐఏఎస్ అధికారులు పేర్లు ఎఫ్‌బిఐ పేర్కొంది. విద్యుత్ కొనుగోలులో ఆదాని సంస్థ నుంచి జగన్ రెడ్డికి రూ.1,750 కోట్లు లంచం ముట్టిందని అక్కడి ఎఫ్బీఐ తేల్చింది. జూన్ 2020లో 90 రోజుల్లో డిస్కాంలతో పీపీఏ డిస్ట్రిబ్యూషన్ ఒప్పందం చేసుకోవాలని సెకీతో రాష్ట్ర ప్రభుత్వం అగ్రిమెంట్ చేసుకుంటే 18 నెలలు అయినా జగన్ రెడ్డి ఎందుకు చేసుకోలేదు? మా దగ్గర 9 వేల మెగా వాట్ల సోలార్ పవర్ ఉంది కొనుక్కోండని రాష్ట్ర ప్రభుత్వాలను సెకీ కోరగా మాకొద్దంటే మాకొద్దు ఆ రేటుకు మేం కొనలేం మీకు దండం పెడతామని అన్ని రాష్ట్రాల డిస్కంలు జంకాయి.

కానీ జగన్ రెడ్డి మాత్రం మార్కెట్ రేటు కంటే ఎక్కువ రేటైనా మాకు కావాలంటే మాకు కావాలని ఎగబడ్డాడు. ఈ విషయాన్ని ఎఫ్‌బీఐ తేల్చింది. అన్ని రాష్ట్రాలు వద్దు అంటున్నాయని ఆగస్టు 2021లో ఆదాని వచ్చి జగన్ రెడ్డిని తాడేపల్లి ప్యాలెస్‌లో కలిశారు. జగన్ రెడ్డికి లంచం ఇస్తామనడంతో ఫైలు తాడేపల్లి ప్యాలెస్ నుంచి అర్ధరాత్రులు కూడా పరిగెత్తింది. ఐఏఎస్ అధికారులు కూడా నిద్రపోకుండా అర్ధరాత్రి ఒంటిగంటకు అప్పటి మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి తలుపు కొట్టారు. సైన్ పెట్టమంటే ఇందులో ఏదో లొసుగుందని గుర్తించి జాగ్రత్తపడి బాలినేని వాసు సైడ్ అయ్యారు. దాంతో మంత్రి ప్రమేయం



లేకుండానే సెకీతో అగ్రిమెంట్ ఫైలును క్యాబినేట్‌లో పెట్టి ఆమోదం తెలిపింది గత వైసీపీ ప్రభుత్వం.

లంచం తీసుకోవడం గొప్ప కాదు, కానీ అమెరికా కోర్టులో జగన్ రెడ్డి పేరు రావడం గొప్పతనం. న్యూయార్క్ గ్లామర్ బాయ్‌గా జగన్ రెడ్డి నేడు గుర్తింపుపొందాడు. ఒడిశాతో కుదుర్చుకున్న ఒప్పందానికి తీసుకున్న లంచం కంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న లంచం ఎక్కువని ఎఫ్‌బీఐ ఛార్జ్ షీట్‌లో పేర్కొంది. అవినీతిలో జగన్ రెడ్డికి మించిన రారాజు లేడు. జగన్ రెడ్డికి 200 మిలియన్ డాలర్ల లంచం జగన్ రెడ్డికి ముట్టిన తర్వాత ఫైలు చాలా వేగంగా పరిగెత్తిందని ఎఫ్‌బిఐ గుర్తించింది. విద్యుత్ కొనుగోలులో చంద్రబాబు కుదుర్చుకున్న పీపీఏలు తప్పని జులై 2019లో అజయ్ కళ్ళెం రెడ్డి, శ్రీకాంత్‌తో సహా మరో ఐఏఎస్ అధికారులు ప్రెస్ మీట్టి చంద్రబాబు తప్పు చేశారని అన్నారు.

ఇప్పుడు ఎఫ్‌బీఐ పొందుపర్చిన ఛార్జ్ షీట్‌లో జగన్ రెడ్డి అవినీతి గురించి చదువుకొని... మీరు ప్రేమించిన జగన్ రెడ్డి దొంగ, దోపిడీదారుడు అని ఒప్పుకొని చంద్రబాబును క్షమాపణ కోరాలి. ఇక్కడ సీబీబీ, ఈడీ కేసులు 14, 18 సంవత్సరాలు నడిపించినట్లు ఈ కేసును కూడా నడిపించవచ్చని అనుకోవద్దు జగన్ రెడ్డి. జ్యూరీ ట్రైల్ బై డిమాండ్ ప్రకారం ఒక సంవత్సరంలో ఈ కేసులో జడ్జిమెంట్ వస్తుంది. అది కూడా ఇక్కడిలా జడ్జీలు కాదు జడ్జిమెంట్ ఇచ్చేది, ప్రజల్లో నుంచి కొంతమందిని ఎంచుకొని వారిచే జడ్జిమెంట్ ఇప్పిస్తారు. ఒక సంవత్సరంలో జగన్ రెడ్డి బాగోతం మొత్తం బయటపెడనుంది. జగన్ రెడ్డి కానీ, విజయ్ సాయిరెడ్డి కానీ ఇందులో ఎవరెవరి ప్రమేయం ఉందో వారెవ్వరూ తప్పించుకోలేరు. ఇక్కడిలా జైలుకు భారతిరెడ్డి క్యారేజీ తీసుకురాలేదు. కాబట్టి బ్రెడ్ ముక్కలు తినడం నేర్చుకోండి.

నాడు చంద్రబాబు ఒక యూనిట్ విద్యుత్‌ను రూ.4.43కు కొన్నారని దొంగా అని అవినీతి పత్రిక సాక్షి అంటోంది. రూ.4.43కు కొన్న మేమే దొంగలమైతే నాడు తెలంగాణ ఎన్టీపీఎస్ రూ.4.66 కు కొనింది. అంటే కేసీఆర్ దొంగా..? మన రాష్ట్రమే కాదు ఆ రోజు భారతదేశంలో ఉన్న మార్కెట్ రేటు అది. రూ.4.43 నుంచి రూ.4.67 వరకు వ్యత్యాసముంది. అందుకే ఆ రేటుకు మిగిలిన రాష్ట్రాలకంటే మనమే తక్కువ రేటుకు కొన్నాం. అనంతపూర్ సోలార్ పార్క్‌కు చేసిన పీపీఏలో అన్ని రాష్ట్రాలు కుదుర్చుకున్న రేటు కంటే తక్కువ రేటుకు చంద్రబాబు కుదుర్చుకున్నారు. ఇందులో ఏదో తప్పు జరిగిందని అవినీతి పత్రికల కథనాలు రాసింది. నిజంగా తప్పు జరిగుంటేయ మీరు ప్రభుత్వంలో ఉండి కూడా ఎందుకు విచారణ జరిపించలేదు అజయ్ కళ్ళెం రెడ్డి? ఎందుకు సీబీఐ, ఎఫ్‌బిఐలు మా మీదకు రాలేదు.

ఇందులో ఎక్కడ తప్పు జరిగిందో అజెయ్ కళ్ళెం రెడ్డి, శ్రీకాంత్‌లు సమాధానం చెప్పాలి. మా హయాంలో ప్రతీ ఒప్పందాలు, జీవోలు వెబ్‌సైట్‌లో ఉండేవి. చంద్రబాబు ఎవర్ని కలిసినా, ఎవరు చంద్రబాబుని కలిసినా, ఎందుకు కలిశారో, ఏంటో అంతా ఓపెన్ బుక్. సీఎస్ నుంచి ఆఫీస్ బాయ్‌ల వరకు అందరూ మీటింగ్ వద్దే ఉండేవారు. జగన్ రెడ్డిలా దొంగ జీవోలు, దొంగ మీటింగ్‌లు చంద్రబాబు జరపలేదు. కానీ జగన్ రెడ్డి ఐదేళ్ళలో ఎవర్ని కలిసినా జగన్ రెడ్డి, అతని భార్య భారతీ రెడ్డి తప్పించి ఎవరూ ఉండేవాళ్ళు కాదు. దీని వెనుకున్న అంతర్యమేమిటో ఎవరికి తెలియదు. వీటిన్నింటినీ ఎఫ్‌బీఐ పసిగట్టింది. జగన్ రెడ్డి చేసిన అవకతవకలను ఎఫ్‌బీఐ పసిగట్టింది. కొద్ది రోజుల్లోనే అన్ని ఆధారాలతో కోర్టులో సమర్పించనుంది.

2021లో 6.4 గిగా వాట్ల సోలార్ పవర్‌కు ఏపి గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్ టెండర్‌కు పిలిచింది. ఆదాని, షిర్డిసాయి, టొరెంట్ వంటి నాలుగు కంపెనీలు టెండర్లకు వచ్చాయి. మేం కూడా టెండర్ ప్రక్రియలో పాల్గొంటామని టాటా కంపెనీ వచ్చింది. టాటా కంపెనీ ఎవరికీ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వదని, వారు లంచాలు ఇచ్చారంటే ప్రపంచంలో ఎవ్వరూ నమ్మరని జగన్ రెడ్డి ప్రభుత్వం టెండర్ కంపెనీలో టాటా కంపెనీ పాల్గొనేందుకు ససేమిరా అంది. కొన్ని అభ్యంతరాలను తెలుపగా ఈ టెండర్‌ను జగన్ రెడ్డి రద్దు చేసింది. టాటా కంపెనీ పెట్టిన అభ్యంతరాలు సరైనవే అని కింద స్థాయి కోర్టు తీర్పును కూడా ఇచ్చింది.

నేడు ఈ కేసు హైకోర్టులో ఉంది. మన రాష్ట్రానికి రావాల్సిన 6,400 మెగా వాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టును జగన్ రెడ్డి నాశనం చేశాడు. 2014లో 5 పీపీఏలపై చంద్రబాబు సైన్ చేశారు. కర్నూలు, అనంతపూరంలో ప్లాంట్లు మొదలయ్యాయి. చంద్రబాబు విజనరీని మెచ్చి మేం వస్తామంటూ ఎన్నో సాఫ్ట్ బ్యాంకు సంస్థలు రాష్ట్రానికి క్యూ కట్టాయి. జగన్ రెడ్డి సీఎం అయ్యాక కక్షగట్టి నాడు చంద్రబాబు కుదుర్చుకున్న పీపీఏలను రద్దు చేస్తామనడంతో ఆ సంస్థలన్నీ పై హైకోర్టుకు వెళ్ళాయి. ఆ సంస్థలన్నీ తమ కార్యకలాపాలను నిలిపేసి వెనక్కి వెళ్ళిపోయాయి.

ప్రపంచంలోనే నెం.1 దిగ్గజ జపాన్ సంస్థ ఎస్బీ ఎనర్జీ సాఫ్ట్ బ్యాంక్ కంపెనీ సైతం జగన్ రెడ్డి ప్రభుత్వం వెనక్కి పంపించింది. 2023 నవంబరు మూడోతేదీన మరలా తిరిగి వచ్చేయండని ఆ కంపెనీలన్నింటికీ జగన్ రెడ్డి లేఖలు రాశారు. ఆ రోజే గనుక జగన్ రెడ్డి ఆ సంస్థలను వేధించకుండా ఆపి ఉంటే 6 వేల నుండి 10 వేలు మెగా వాట్లు మన రాష్ట్రంలో ఉండేవి. నేడు మన రాష్ట్రానికి మనిహారంగా నిలిచేయి. ఒక మెగా వాట్‌కి రూ.14 లక్షల జీఎస్టీ వచ్చేది. అందులో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చేది. జగన్ రెడ్డి వల్ల రూ.1,260 కోట్లు నష్టం వాటిల్లింది. ప్రతీ మెగా వాట్‌కి రూ.20 లక్షలు గ్రాంట్‌ను రెన్యూవబుల్ ఎనర్జీ మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చేది. దాంతో రూ.1,800 కోట్లు నష్టం వాటిల్లింది. లంచమే ముఖ్యమనుకున్న జగన్ రెడ్డి వల్ల మొత్తంగా రూ.3,060 కోట్లు నష్టం వచ్చింది.

## తప్పులు చేసిన వారే రెడ్‌బుక్ అంటే భయపడుతున్నారు!

- ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

**గుంటూరు, మహానాడు:** పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ(టీడీపీ)లో గుర్తింపు ఉంటుందని, దానికి ఉదాహరణ దేగల ప్రభాకర్ కి ఏపీఐడీసీ ఛైర్మన్ పదవి ఇవ్వటమే అని మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఏపీఐడీసీ ఛైర్మన్ గా దేగల ప్రభాకర్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గుంటూరులో సిద్ధార్థ గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామిక వేత్తల చూపు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ పైనే ఉందన్నారు. తప్పులు చేసినవారు రెడ్ బుక్ అంటే భయపడుతున్నారని తెలిపారు.

ఏ తప్పూ చేయని చంద్రబాబుని 53 రోజులు జైల్లో పెట్టారని, అలాగే తన కుమారుడు శరత్‌ని గత సైకో ప్రభుత్వం 20 రోజులు జైల్లో పెట్టిందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలోవలె తమ ప్రభుత్వంలో కక్ష సాధింపులు, అక్రమ కేసులు ఉండవని, అలాగే తప్పు చేసిన వారిని చట్ట ప్రకారమే శిక్షిస్తామని ప్రత్తిపాటి అన్నారు.

అమెరికాలో బయటపడ్డ జగన్ 1750 కోట్ల లంచం కేసు అతని అవినీతిలో కొంత భాగం మాత్రమేనని, గత ఐదేళ్ల హయాంలో అంతకు పదింతల అవినీతి జరిగింది, త్వరలోనే మొత్తం అన్నీ బయటకు వస్తాయన్నారు.



టీడీపీలో సీనియర్లకు గుర్తింపు తగ్గుతుందనే ప్రచారం కరెక్ట్ కాదన్నారు. మిమ్మల్ని భవిష్యత్తులో మళ్ళీ మంత్రిగా చూసే అవకాశం ఉందా అంటూ ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ.. అవకాశాన్ని బట్టి చంద్రబాబు, లోకేష్ అందరికీ న్యాయం చేస్తారని, ప్రతి ఒక్కరి సేవలు పార్టీ ఉపయోగించుకుంటుందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

## పరవాడలో ఫార్మా కంపెనీలో విషవాయువు లీక్

- ఒడిశా కార్మికుడి మృతి
- పరవాడ ఫార్మాలో ప్రమాదంపై దర్యాప్తు
- కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశం





**అనకాపల్లి, మహానాడు:** అనకాపల్లి జిల్లా, పరవాడలోని టాగోర్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో జరిగిన ఘోర ప్రమాద ఘటనపై దర్యాపునకు ఆదేశించినట్లు కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ మంగళవారం సాయంత్రం 4:30 గంటలకు కంపెనీ ఉత్పత్తి కర్మాగారంలో, రియాక్టర్-కమ్-



రిసీవర్ ట్యాంక్ (జీఎల్ఆర్-325) నుండి లిక్విడ్ రూపంలో ఉన్న 400 లీటర్ల హెచ్‌సీఎల్ లీక్ అయి కింద నేలపై పడినట్లు తెలిసిందన్నారు. సంఘటనా స్థలంలో గల కార్మికుల్లో ఎవరిలోనూ తక్షణ వైద్యపరమైన అవసరాన్ని గమనించలేక పోయారన్నారు. రాత్రి సమయంలో లిక్విడ్ లీకేజీకి సమీపంలో ఉన్న తొమ్మిది మంది కార్మికులు శ్వాస, దగ్గుతో ఫిర్యాదు చేశారని, వీరిని కంపెనీ వారు విశాఖపట్నం గాజువాకలోని పవన్‌సాయి ఆసుపత్రికి తరలించారని కలెక్టర్ తెలిపారు. తొమ్మిది మందిలో ముగ్గురిని విశాఖపట్నంలోని షీలానగర్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలిం చారని, దురదృష్టవశాత్తు బుధవారం మధ్యాహ్నం 12:30 గంటలకు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ ఒడిశా రాష్ట్రానికి చెందిన హెల్పర్ గా పనిచేస్తున్న 23 ఏళ్ళ అమిత్ అనే కార్మికుడు మృతి చెందినట్టు పేర్కొన్నారు. మిగిలిన ఇద్దరికి వెంటిలేటరుపై చికిత్స అందిస్తున్నారని, ఆరుగురి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు డాక్టర్లు తెలిపారన్నారు.

ప్రమాదానికి గల కారణాన్ని తెలుసుకోవడానికి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తో పాటు సంఘటన స్థల పరిశీలనకు ఆదేశించినట్టు తెలిపారు. సంఘటన స్థలంలో సీసీటీవీ ఫుటేజీ సేకరించాలని కలెక్టరు అధికారులకు ఆదేశించారు. మేనేజ్‌మెంట్‌పై అవసరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడి నుండి ఫిర్యాదు అందినట్టు తెలిపారు.

## పరవాడ ఫార్మాసిటీలో ప్రమాద బాధితులకు అందుతున్న వైద్య సాయంపై సీఎం ఆరా!

- బాధితులకు ప్రభుత్వ పరంగా అండగా ఉండాలని అధికారులకు ఆదేశం

**అమరావతి, మహానాడు:** విశాఖ జిల్లా, పరవాడ ఫార్మాసిటీ తాగూర్ లేబరేటరీలో జరిగిన ప్రమాదంలో అస్వస్థతకు గురైన సిబ్బంది ఆరోగ్య పరిస్థితిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో మాట్లాడారు. హైడ్రోక్లోరిక్ యాసిడ్ లీక్ అయిన ఘటనలో ఒకరు చనిపోగా, ఇద్దరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని... వారిని క్రిటికల్ కేర్ సెంటర్లో ఉంచి చికిత్స అందిస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

అస్వస్థతకు గురైన వారిలో మరో ఆరుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, వారికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామని జిల్లా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

బాధితులకు మెరుగైన వైద్యం అందించి ప్రాణాపాయం లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా వారికి సాయం అందించాలని చంద్రబాబు అధికారులుకు నిర్దేశించారు. బాధితులకు అందుతున్న సాయంపై జిల్లా యంత్రాంగం, సంబంధిత మంత్రులు స్వయంగా పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి సూచించారు.


# గిరిజనుల భూములపై కన్నబాబు అనుచరుల కన్ను!




- మాజీ మంత్రి విశ్వరూప్ తన క్లాస్ మెంట్ అని దందా సాగించిన విద్యాశాఖ అధికారి
- వివిధ సమస్యలపై పోటెత్తిన అర్జీదారులు
- వినతులు స్వీకరించిన ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, లిడ్ క్యాప్ చైర్మన్

**మంగళగిరి, మహానాడు:** మాజీ మంత్రి కురసాల కన్నబాబు, ఎమ్మెల్సీ అనంత బాబు అండదండలతో గిరిజనుల భూములకు నకిలీ పత్రాలు సృష్టించి భూములు కొట్టేస్తున్నారని, తమపై దౌర్జన్యం చేస్తున్నారని, భూములు ఆక్రమించిన అక్కిస బాల కృష్ణ, కంగల వెంకటేశ్వరరావు, కత్తుల సోమిరెడ్డి, చెదల అబ్బాయిరెడ్డిల పై కఠిన చర్యలు తీసుకోవాలని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడు మిల్లి మండలం మద్దులూరు గ్రామానికి చెందిన పలువురు గిరిజనులు గ్రీవెన్స్‌లో కోరారు. తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఇక్కడి కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో బాధితులు నేతలకు ఫిర్యాదు చేశారు. ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తక్ అహ్మద్, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్య రావులు అర్జీలు స్వీకరించి, విచారించి చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించారు.


- ముమ్మిడివరం మండల విద్యాశాఖాధికారి రమణశ్రీ నాటి వైసీపీ మంత్రి పినిపే విశ్వరూప్ తన క్లాస్ మెంట్ అని చెప్పుకుని.. జిల్లా విద్యా వ్యవస్థలో అధిపత్యం చేసి అవినీతి కార్యక్రమాలకు పాల్ప డ్డారని అతని అవినీతిపై విచారణ చేపట్టి అతన్ని విధుల నుండి సస్పెండ్ చేయాలని రిటైర్డ్ ఎంఈఓ సత్యప్రసాద్ నేతలకు విజ్ఞప్తి చేశారు.
- పల్నాడు జిల్లా నకరికల్లు మండలం చీమలమర్రి గ్రామానికి చెందిన యర్రం నేని నందియ్య విజ్ఞప్తి చేస్తూ.. పెమ్మ నరేష్ అనే వ్యక్తి మహా సిమెంట్ ఫ్యాక్టరీలో క్యాంటీన్, అక్కడ పనిచేసే వర్కర్స్ కు బియ్యం సరఫరా కాంట్రాక్టు ఇప్పిస్తానని చెప్పి రూ. కోటి ఇరవై లక్షలు తీసుకుని తమను మోసం చేశారని.. డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే తమను చంపేస్తామని బెదిరిస్తున్నారని.. అతనిపై చర్యలు తీసుకుని తమకు డబ్బులు తిరిగి వచ్చేలా చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు.
- తాను టీడీపీలో ఉన్నానని గత ప్రభుత్వంలో తనకు నేతన్న నేస్తం



రాకుండా చేశారని.. 93 ఏళ్ల తన అత్త పింఛన్ ను తొలగించారని.. పింఛన్ నేతన్న నేస్తం అందించి తమకు సాయం చేయాలని పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం పెట్లూరివారి పాలెంకు చెందిన కత్రపు రాధాకృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు.
- ఏలూరు జిల్లా ఏలూరుకు చెందిన బలే నరసరాజు విజ్ఞప్తి చేస్తూ.. కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ వద్ద దస్తావేజు లేఖరిగా పనిచేసే దాసరి స్టాలిన్ .. తమ తల్లి ఆస్తిని తన కూతుర్ల పేర్లపై రిజిస్ట్రేషన్, ఆన్ లైన్ చేయిస్తానని చెప్పి తమ వద్ద రూ. పది లక్షలు తీసుకుని మోసం చేశారని.. అతనిపై చర్యలు తీసుకోని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
- సత్యసాయి జిల్లా గార్ల పెంట మండలానికి చెందిన చిలకల అమ్మాజీ విజ్ఞప్తి చేస్తూ.. నెలలో తిరిగి ఇస్తానని తమ వద్ద షేక్ సాయి అనే వ్యక్తి రూ. 10 లక్షలు తీసుకుని డబ్బులు ఇవ్వకుండా తమను బెదిరిస్తున్నారని.. తమ కుటుంబానికి ప్రాణ హాణి ఉందని..



దయచేసి అతనిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
- అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం తిరుమలయ్యగారి పల్లెకు చెందిన చేని లక్షుమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త చనిపోవడంతో తాను తన కుమార్తె వద్దకు వెళితే .. తన ఇంటిని యనపద్ద సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి అక్రమంగా తన తల్లిపేరుపైకి ఎక్కించు కున్నారని.. దాన్ని రద్దు చేసి తన ఇంటిని తనకు ఉండేలా చూడాలని



నేతలకు విజ్ఞప్తి చేశారు.
- బాపట్ల జిల్లా, నిజాంపట్నం మండలం అడవుల దీవి రెవెన్యూ పరిధిలో ఉన్న భూములను వాన్ పిక్ సంస్థ తీసుకోకపోయినా ఆ భూములను నిషేధిత భూముల జాబితాలో చేర్చారని, దీంతో భూ హక్కు దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. దయచేసి తమ భూములను నిషేధిత భూముల నుండి తొలగించాలని ఆ గ్రామస్తులు వేడుకున్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

07

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 28, ఆగస్టు 2023 ||



ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ రఘురామ కృష్ణ రాజు ఢిల్లీ పార్లమెంట్ హౌస్‌లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా, అయ్యన్న పాత్రుడు ,రఘురామ కృష్ణ రాజు , త్వరలో జరుగనున్న 16వ ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ నూతన సభ్యుల అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఓం బిర్లా గారిని ఆహ్వానించారు. ఓం బిర్లా ఆ ఆహ్వానాన్ని గౌరవంగా స్వీకరించి, ప్రతిపాదిత అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి లోక్‌సభ కార్యదర్శులయం ద్వారా అవసరమైన అన్ని సహాయాలు అందించనున్నట్లు హామీ ఇచ్చారు.

| Sl. No | Zone | Parliament | Constituency | Total Voters | Total Member ship | Against voter % |
|---|---|---|---|---|---|---|
| 1 | Zone 4 | Rajampet | RAJAMPET | 2,41,334 | 93,697 | 38.82% |
| 2 | Zone 4 | Chittoor | KUPPAM | 2,25,783 | 82,492 | 36.54% |
| 3 | Zone 5 | Anantapur | KALYANDURG | 2,30,694 | 77,764 | 33.71% |
| 4 | Zone 2 | Narsapuram | PALACOLE | 1,95,122 | 72,726 | 37.27% |
| 5 | Zone 4 | Nellore | ATMAKUR | 2,15,401 | 66,339 | 30.80% |
| 6 | Zone 3 | Guntur | MANGALAGIRI | 2,92,464 | 65,778 | 22.49% |
| 7 | Zone 4 | Ongole | KANIGIRI | 2,40,079 | 60,101 | 25.03% |
| 8 | Zone 4 | Rajampet | KODUR | 2,04,465 | 54,138 | 26.48% |
| 9 | Zone 3 | Narasaraopet | VINUKONDA | 2,64,691 | 50,567 | 19.10% |
| 10 | Zone 4 | Nellore | KAVALI | 2,38,540 | 49,018 | 20.55% |

టీడీపీ సభ్యత్వంలో టాప్-10లో నిలిచిన నియోజకవర్గాలు



ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో బుధవారం మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో సమావేశమై రాజధాని అమరావతి, సంబంధించి పలు అంశాలపై చర్చించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యుడు భాష్యం ప్రవీణ్.



## గుంటూరు జైలుకు విజయపాల్!

**గుంటూరు, మహానాడు:** విజయ్ పాల్ కు 14 రోజుల రిమాండ్‌ను న్యాయస్థానం విధించింది. విచారణ నిమిత్తం పోలీసులు విజయ్ పాల్ ను కస్టడీ కి కోరారు. రఘురామకృష్ణరాజు ను వేధించిన వ్యవహారంలో కుట్ర దాగి ఉందని, కుట్రదారులు ఎవరో తేలాలంటే పోలీసు కస్టడీకి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. విజయ్ పాల్‌ను గుంటూరు జిల్లా జైలుకు తరలించారు.

## పరవాడలో ఫార్మా కంపెనీలో విషవాయువు లీక్

- ఒడిశా కార్మికుడి మృతి

**పరవాడ, మహానాడు:** అనకాపల్లి జిల్లా, పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీలో గ్యాస్ లీక్ కాగ ఓ కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగళవారం రాత్రి ఠాగూర్ ఫార్మా పరిశ్రమలో విషవాయువులు లీక్ అయ్యాయి. తొమ్మిది మంది



అస్వస్థతకు గురయ్యారు. దీంతో వీరిని దగ్గరలోని ఆసుపత్రిలో తీసుకెళ్లారు. ఈ ప్రమాదంలో ఓ కార్మికుడు మృతి చెందాడు. మృతుడు ఒడిశాకు చెందిన కార్మికుడిగా గుర్తించారు.

## డిగ్రీల కంటే జీవితంలో విజయ సాధించడం ముఖ్యం


- చీఫ్ విప్ జీవీ

**వినుకొండ, మహానాడు:** డిగ్రీల కంటే కూడా జీవితంలో విజయం సాధించడం ముఖ్యమని, ఆ విజయాలూ ఉన్నతంగా ఉండాలని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆకాంక్షించారు. జీవితంలో డబ్బు సంపాదన అవసరమే అయినా జీవితంలో మంచి పేరుప్రతిష్ఠలు తెచ్చుకోవడం కర్తవ్యంగా భావించాలని సూచించారు. వినుకొండ విశ్వసాయి జూనియర్ కళాశాల, మహిళా జూనియర్ కళాశాల ఏడో వార్షికోత్సవం మంగళవారం ఘనంగా



నిర్వహించారు. బ్రహ్మనాయుడు కన్వెన్షన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జీవీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలకు చీఫ్ విప్ జీవీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన బహుమతులు అందజేశారు. జీవీ ఆంజనేయులుతో పాటు మక్కెనను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. అనంతరం జీవీ మాట్లాడారు. వినుకొండ ప్రాంతంలో మట్టిలోమాణిక్యాలందరి ప్రతిభ భవిష్యత్తులో వెలుగులోకి వస్తుందన్నారు. ఇంజినీర్లు కావచ్చు, వైద్యులు కావచ్చు, తనలా డిగ్రీ ఫెయిలైన వారు కూడా ఉండొచ్చని, డిగ్రీ ఫెయిలైన పర్వాలేదు కానీ జీవితంలో విజయం సాధించడం ముఖ్యమని పిలుపునిచ్చారు.





## సంద్రంలో చిక్కున్న మత్స్యకారులు సురక్షితం!

- కృష్ణపట్నం పోర్టుకు చేర్చిన జిల్లా యంత్రాంగం
- సకాలంలో స్పందించిన ప్రభుత్వం, కలెక్టర్

**తిరుపతి, మహానాడు:** సముద్రంలో చిక్కుకున్న మత్స్యకారులను రక్షించి, కృష్ణపట్నం పోర్టు కు చేర్చినట్టు కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ బుధవారం తెలిపారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వాయుగుండం బలపడి తుఫాన్ తీవ్రతరం అవుతుందని, దీని ప్రభావం వలన ఈ నెల 28 వరకు ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ముందస్తుగా మత్స్యకారులను సముద్రంలోకి చేపల వేటకు వెళ్ళరాదని తెలిపింది. అయినప్పటికీ నెల్లూరు జిల్లాకు చెందిన తొమ్మిది మంది మత్స్యకారులు వేటకు వెళ్ళారు. వీరి మెకనైజేడ్ బోటు తిరుపతి తీరం వాకాడు మండలంలోని వడపాలెం - వై.టి.కుప్పానికి 14 కిలో మీటర్ల దూరంలో మరమ్మతుకు గురైంది. బోటు లో ఉన్న జాలర్ల నుండి అందిన సమాచారం మేరకు మంగళవారం తిరుపతి కలెక్టర్ సత్వరమే స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో సంప్రదించి సంబంధిత నేవీ, కోస్ట్ గార్డ్ అధికారులు వెంటనే పెద్ద పడవల సహాయంతో సముద్రంలోకి వెళ్ళారు. దుగ్గరాజపట్నం వద్ద చిక్కుకుపోయిన బోటుతో పాటు బోగోలు మండలం పాతపాలెం, చెన్నరాయునిపాలెం గ్రామానికి చెందిన మత్స్యకారులను సురక్షితంగా బుధవారం ఉదయం 10 గంటలకు కృష్ణపట్నం చేర్చారు.

ఈ మేరకు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తమను కాపాడిన రాష్ట్ర ప్రభుత్వానికి, కలెక్టర్ కి వారి యంత్రాంగానికి మత్స్యకారులు కృతజ్ఞతలు తెలిపారు. సీహెచ్.రమేష్, కె. ఏడుకొండలు, కె.చిట్టిబాబు, కె.తిరుపతి, వి.హరి బాబు, వై.అరవండి, కె.వెంకట రమణయ్య, సి.హెచ్ శివాజీ, ఎ.తిరుపతిలు ఒడ్డుకు చేరిన వారిలో ఉన్నారు.







తన మనువడు తలసాని శ్రీవెన్ మొదటి పుట్టినరోజు వేడుకలు, సోదరుడు తలసాని మహేష్ యాదవ్ కుమార్తె వివాహానికి హాజరుకావాలని కోరుతూ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి డిప్యుటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్‌కి , ప్రతిపక్ష నాయకులు మధుసూదనాచారికి మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అసెంబ్లీలో కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు.





నూతనంగా టిటిడి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బి ఆర్ నాయుడు బుధవారం మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చైర్మన్ బి ఆర్ నాయుడు ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



బుధవారం కేంద్ర ఉపరితల రవాణా,జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో ఢిల్లీలోని ఆయన నివాసంలో రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశమయ్యారు.

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను కలిసిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

- స్పీకర్ ఛాంబర్‌లో ఘనస్వాగతం పలికిన లేజిస్లేచర్ సెక్రటరీ నరసింహాచార్యులు

**హైదరాబాద్, మహానాడు:** తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్





లను అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్ లో టీటీడీ నూతన చైర్మన్ బీఆర్ నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ అసెంబ్లీకి విచ్చేసిన బీఆర్ నాయుడికి లేజిస్లేచర్ సెక్రటరీ డాక్టర్ వి. నరసింహా చార్యులు ఘన స్వాగతం పలికారు.

తెలంగాణ రాష్ట్రం నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమల వెంకటేశ్వర స్వామివారి దర్శనం కోసం వస్తున్నందున తెలంగాణ రాష్ట్ర శాసన సభ్యులు, శాసన మండలి సభ్యుల సిఫారసు లేఖలను పరిగణనలోకి తీసుకోవాలని స్పీకర్ ప్రసాద్ కుమార్, కౌన్సిల్ చైర్మన్ గుత్తా కోరారు. దీనికి నాయుడు సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో మాట్లాడి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. భూపాలపల్లి శాసన సభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు, లేజిస్లేచర్ అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాల లక్ష్యాల్ని త్వరితగతిన అందుకోవాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మహానాడు:** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పక్కా గృహాల నిర్మాణాల లక్ష్యాన్ని వంద రోజుల్లోపు కార్యక్రమంలో భాగంగా పూర్తి చేయాలని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం గృహ నిర్మాణ శాఖ పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో చేపట్టిన పక్కాగృహాల నిర్మాణాలు ఎంతవరకు వచ్చాయని ఆరా తీశారు. సొంత స్థలం ఉండి పక్క ఇంటిని నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్న వారి వివరాలను సేకరించాలన్నారు.

వచ్చే ఆర్థిక సంవత్సరంలో నియోజకవర్గానికి అధిక సంఖ్యలో పక్కా గృహాలు మంజూరయ్యేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. పక్కా గృహం మంజూరై



ఇప్పటివరకు పనులు ప్రారంభించని వారిని చైతన్యపరిచి సొంతింటి కలను సాకారం చేసుకునేలా వెన్ను తట్టాలని అధికారులను కోరారు.



## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మాధవి శంకుస్థాపనలు

**గుంటూరు, మహానాడు:** పశ్చిమ నియోజకవర్గంలోని 45వ డివిజన్‌లో సిసి రోడ్లు, డ్రైన్లు వంటి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. డివిజన్ లోని మూడు ప్రాంతాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గుంటూరు నగరాన్ని మహా నగరాలకు దీటుగా దీర్చిదిద్దుతామని, గత పాలకుల అసమర్థతో నియోజకవర్గంలో అనేక చోట్ల యూజీడి పనులు నిలిచి పోయాయని, త్వరలోనే మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ సహకారంతో పనులను చేపడతామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వడ్లమూడి వెంకటేశ్వరావు, కొమ్మినేని కోటేశ్వర రావు, దామచర్ల శ్రీనివాస్ రావు, ముత్తునేని రాజేష్, కన్నసాని బాజి, రఫీ, సాయి, బెజవాడ కృష్ణ రెడ్డి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1 నుంచి రెవెన్యూ సదస్సులు

**అమరావతి, మహానాడు:** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వచ్చే నెల ఒకటోతేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. గ్రామ, మండల స్థాయిలో సభల ద్వారా ఫిర్యాదులు



స్వీకరించి 45 రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనుంది. వీటి పర్యవేక్షణకు ఓ సీనియర్ ఐఏఎస్ ను ప్రతి జిల్లాకు నోడల్ అధికారిగా నియమించనుంది. భూ ఆక్రమణలు, సరిహద్దు వివాదాలు, మ్యుటేషన్లు, రికార్డుల్లో మార్పులు లాంటి సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించనుంది.



ఢిల్లీలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీని మర్యాద పూర్వకంగా కలిసిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ప్రియాంక గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్.. తెలంగాణలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆరా తీసిన ప్రియాంక గాంధీ.



ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్‌ని ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి.




## గురుకుల ఒలింపిక్స్ - 2024 ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

మోనాబాద్, చేవెళ్ల రోడ్డులోని శ్రీ స్వామి నారాయణ గురుకుల్ వద్ద నిర్వహించిన "గురుకుల ఒలింపిక్స్ - 2024" క్రీడా వేడుకలను గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మంత్రి క్రీడల ప్రాముఖ్యతను, విద్యార్థుల్లో శారీరక మరియు మానసిక అభివృద్ధికి క్రీడలు కలిగించే ప్రేరణను కొనియాడారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 28, ఆగస్టు 2023 ||





## నేను సెకండ్ హ్యాండా?

సిటాడెల్ వెబ్‌సిరీస్‌లో భాగంగా సమంత గత కొద్ది రోజులుగా వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్న విషయం తెలిసిందే. తన జీవితంలో జరిగిన అనేక విషయాలపై తరచుగా గుర్తు చేసుకుంటూ కాస్త ఎమోషనల్ అవుతున్నారు సామ్. విడాకులు తీసుకోవడం.. మయోసైటిస్ బారినపడటం.. వంటి క్లిష్టమైన పరిస్థితుల కోసం సందర్భం వచ్చినప్పుడల్లా మాట్లాడుతున్నారు. తాజాగా మరో ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు సామ్. విడాకుల సమయంలో తనకు సంబంధించిన ఎన్నో అవాస్తవాలు చాలామంది ప్రచారం చేశారని సమంత ఆవేదన వ్యక్తం చేశారు. అవి అబద్ధాలు కాబట్టి వాటి గురించి ఎప్పుడూ మాట్లాడాలని అనుకోలేదని తెలిపారు. తాను కష్టాల్లో ఉన్నప్పుడు కొందరు స్నేహితులు, కుటుంబ సభ్యులు మంచి మద్దతు పలికారని చెప్పారు. విడాకుల సమయంలో తాను చాలా ట్రోల్స్ ఎదుర్కొన్నానని తెలిపారు. ఓ ఇద్దరి మధ్య రిలేషన్ బ్రేక్ అయితే అనేక మంది అమ్మాయిలనే నిందిస్తారని బాధపడ్డారు. మనం అలాంటి సమాజంలో బతుకుతున్నామని చెప్పారు. ముఖ్యంగా విడాకుల అయిన తర్వాత అమ్మాయిలకు సొసైటీ కొన్ని ట్యాగ్స్ తగిలిస్తుందని సమంత వ్యాఖ్యానించారు. సెకండ్ హ్యాండ్, ఆమె జీవితం వేస్ట్, యూజ్డ్ అని అంటారని తెలిపారు. అలా ఎందుకు చేస్తారో తనకు ఇప్పటికే అర్థం కావడం లేదని అన్నారు. అలాంటి మాటలు సదరు అమ్మాయి, వాళ్ల ఫ్యామిలీని ఎంతో బాధపడేలా చేస్తాయని చెప్పారు. ఆ తర్వాత తన పెళ్లి గౌను రీమోడల్ చేయించిన విషయంపై మాట్లాడారు. ఆ సమయంలో చాలా బాధపడినట్లు తెలిపారు. మ్యారేజ్ గౌను రీడిజైన్ చేయించి.. తాను రివెంజ్ తీర్చుకోవాలని అనుకోలేదని తెలిపారు సమంత. లైఫ్ లో జరిగిన విషయాలు దాచుకోవాలని అనుకోవడం లేదని చెప్పారు. ఎన్నో కష్టమైన స్టేజీలు దాటుకుని ఇక్కడి వరకు వచ్చానని పేర్కొన్నారు. అది తన స్ట్రెంత్ కు ఒక నిదర్శనమని అన్నారు. ప్రస్తుతం తాను చాలా హ్యాపీగా ఉన్నట్లు వెల్లడించారు.



## గోదారి గట్టుపైన వెంకటేష్‌తో ఐశ్వర్య

విక్టరీ వెంకటేష్ ఎక్స్-కాప్ గా నటిస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ హోల్సమ్ ఎంటర్ టైనర్ 'సంక్రాంతికి వస్తున్నాం'. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రం సంక్రాంతికి విడుదలకు సిద్ధమవుతోంది. మేకర్స్ ఈ మూవీ ఫస్ట్ సింగిల్ గోదారి గట్టుకు సంబంధించిన అప్‌డేట్‌తో వచ్చారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి మ్యూజిక్ అందించారు. రమణ గోగుల పాడిన ఈ పాట ఆయన కమ్ బ్యాక్ ని సూచిస్తుంది. ఈ బ్రీజీ రొమాంటిక్ మెలోడీకి భాస్కరభట్ల రిరిక్స్ రాశారు. సాంగ్ పోస్టర్ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ మధ్య ఒక బ్యూటీఫుల్ మూమెంట్, వెన్నెల రాత్రి నేపథ్యంలో సెట్ చేయబడింది. పౌర్ణమి ఆకాశంలో అందంగా వుంది, అద్భుతమైన సెట్టింగ్స్ మధ్య రొమాంటిక్ మూమెంట్స్‌ని ఆస్వాదిస్తున్న జంట ఆకట్టుకుంది.





## 55వ ఐఎఫ్ఎఫ్ఐలో 'మా కాళి'

నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్‌హిట్ చిత్రం కార్తికేయ 2 నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అప్ కమింగ్ మల్టీ లింగ్వల్ మూవీ 'మా కాళి' 55వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ఆఫ్ ఇండియా వరల్డ్ ప్రీమియర్ కి గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, బెంగాల్ గవర్నర్ ఆనంద బోస్‌తో పాటు నిర్మాత శ్రీమతి వందనా ప్రసాద్, దర్శకుడు విజయ్ యెలకంటి, లీడ్ యాక్టర్ అభిషేక్ సింగ్, డిజిపి గోవా పోలీస్ అలోక్ కుమార్ ఐపిఎస్ హాజరయ్యారు. మా కాళి ప్రీమియర్ ప్రేక్షకులు, ప్రముఖుల నుంచి స్టాండింగ్ ఒవేషన్ అందుకుంది. భారతీయ చరిత్రలో చెరిపివేయబడిన అధ్యాయం ఆధారంగా, మా కాళి శక్తివంతమైన కథ, ప్రభావవంతమైన పెర్ఫార్మెన్స్ లతో బెంగాల్‌లోని అన్‌టోల్డ్ చాప్టర్స్ ని ప్రజెంట్ చేస్తోంది. కలకత్తా, నోఖాలీలో జరిగిన క్రూరమైన నరమేధ రక్తపాత సత్యాన్ని హైలైట్ చేస్తూ, భారతదేశ విభజనకు దారితీసిన డైరెక్ట్ యాక్షన్ డే వెనుక ఉన్న సత్యాన్ని ముందుకు తీసుకురావాలనేది మా కాళి లక్ష్యం.

## చీరాలలో 'వీకెండ్'

వి ఐ పి శ్రీ హీరో గా, ప్రియా దేషపాగ హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం, వీకెండ్. ఖడ్గధార మూవీస్ బ్యానర్‌లో ఐ డీ భారతీ నిర్మాతగా తెరకెక్కుతున్న ఈ సినిమాకి బీ రాము రచయిత మరియు దర్శకులు. ఒక పక్కా కమర్షియల్ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న వీకెండ్ సినిమా షూటింగ్ నేడే మొదలైంది. దర్శక నిర్మాతల ఆధ్వర్యంలో చీరాల లోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో సినిమా షూటింగ్ ప్రారంభమైంది. ఎన్ ఆర్ ఐ లేళ జయ గారు మొదట కెమెరా రోల్ చేయగా, సీనియర్ ఆర్టిస్ట్ అజయ్ ఘోష్ గారు మొదట క్లాప్ కొట్టారు. షూట్ మొదలు పెట్టిన అనంతరం ఈ సినిమా యొక్క మొదటి షెడ్యూల్ అంతా చీరాల లోనే జరగబోతుందని చిత్ర దర్శక నిర్మాతలు పేర్కొన్నారు.



## 'ఒసేయ్ అరుంధతి' టీజర్


వెన్నెల కిషోర్, మోనికా చౌహాన్, కమల్ కామరాజు, చిత్రం శ్రీను ప్రధాన పాత్రల్లో రూపొందుతోన్న చిత్రం 'ఒసేయ్ అరుంధతి'. విక్రాంత్ కుమార్ దర్శకత్వంలో పద్మ నారాయణ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రణయ్ రెడ్డి గూడూరు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఈ సినిమా విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మేకర్స్ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే.. పెళ్లైన హీరోయిన్ అనుకోని పరిస్థితుల్లో భర్తను హత్య చేస్తుంది. శవాన్ని దాచి పెట్టి పారిపోవటానికి ప్రయత్నిస్తుందని అర్థమవుతుంది. శవాన్ని వెతికే క్రమంలో పోలీసులు ఓ తాగుబోతు సహా అనుమానం ఉన్న కొందరిని అరెస్ట్ చేస్తారు. ఫ్యామిలీ కామెడీ థ్రిల్లర్‌గా సినిమాను తెరకెక్కించారు. టీజర్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతుంది. కథ ఎలాంటి మలుపులు తీసుకుంది.. ఇంతకీ హీరోయిన్ తన భర్తను ఎందుకు చంపింది.. అనే విషయాలు తెలుసుకోవాలంటే మాత్రం సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్.



## నా కెరీర్‌లో హయ్యస్ట్ బడ్జెట్ మూవీ

# 'రాబిన్‌హుడ్' : హీరో నితిన్

హీరో నితిన్ మచ్-అవైటెడ్ హీస్ట్ కామెడీ రాబిన్‌హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హై బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషనల్ యాక్టివిటీస్ జోరుగా జరుగుతున్నాయి. టీజర్, ఫస్ట్ సింగిల్- వన్ మోర్ టైమ్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీ డిసెంబర్ 25న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అవుతుంది. ఈ సందర్భంగా టీం ఫస్ట్ కనెక్ట్ ప్రెస్ మీట్ ని నిర్వహించింది. హీరో నితిన్ మాట్లాడుతూ.. రాబిన్‌హుడ్.. నేను, వెంకీ కలిసి చేస్తున్న సెకండ్ ఫిల్మ్. 'భీష్మ' మ్యాజిక్ ఈ సినిమాతో మళ్లీ రిపీట్ అవుతుందని స్ట్రాంగ్ గా బిలీవ్ చేస్తున్నాను. శ్రీలీలతో కూడా ఇది నా సెకండ్ ఫిల్మ్. ఈ సినిమాతో మా పెయిర్ హిట్ పెయిర్ అనిపించుకుంటుందని స్ట్రాంగ్ గా నమ్ముతున్నాను. ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్, సాంగ్ కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇంత మంచి సాంగ్స్ ఇచ్చిన జీవి ప్రకాష్ కి థాంక్యూ. మైత్రి మూవీ మేకర్స్ నవీన్, రవి లేకపోతే ఈ సినిమా ఇంత రిచ్, ఇంత గ్రాండ్ గా వచ్చేది కాదు. నా కెరియర్ లోనే ఇది హయ్యస్ట్ బడ్జెట్ సినిమా. ఒక విషయం కాన్ఫిడెంట్ గా చెబుతున్నా. డిసెంబర్ 25 నాడు రాబిన్‌హుడ్ నిర్మాతలు పెట్టిన డబ్బుని రెంట్టింపుతో సహా మీనుంచి దోచుకొని వారికి ఇస్తాడు. గ్యారెంటీ గా చెబుతున్నా. ఈ క్రిస్మస్ మాదే. థాంక్ యూ' అన్నారు.



## 'శ్రీ గాంధారి'గా

# హన్సిక

హారర్ చిత్రాలపై ఆడియెన్స్‌కి ఎప్పుడూ ఓ అంచనాలుంటాయి. ఈ మధ్య నవ్విస్తూనే భయపెట్టించే చిత్రాలు ఎక్కువగా వస్తున్నాయి. హారర్ జానర్ ఎప్పుడూ ఎవర్ గ్రీన్‌గానే ఉంటుంది. ఈ క్రమంలోనే అందాల తార హన్సిక 'శ్రీ గాంధారి' అంటూ భయపెట్టించేందుకు వస్తున్నారు. మసాలా పిక్స్ బ్యానర్‌పై ఆర్ కన్నన్ దర్శకత్వం వహిస్తూ నిర్మించారు. ఇక ఈ చిత్రాన్ని సరస్వతి డెవలపర్స్‌తో కలిసి లచ్చురం ప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాజు నాయక్ తెలుగులో రిలీజ్ చేస్తున్నారు.. ఈ మూవీని వీకేఆర్ (విక్రమ్ కుమార్ రెజింతల) సమర్పిస్తున్నారు. హిందూ ట్రస్ట్ కమిటీకి హెడ్ ఆఫీసర్‌గా పనిచేసే యువతిగా హన్సిక ఈ చిత్రంలో నటించారు. ఆమె 'గంధర్వ కోట' పురాతన స్మారకానికి సంబంధించిన పరిశోధన ప్రాజెక్ట్‌ను చేపట్టడంతో అసలు కథ మొదలవుతుంది. ఒక రాజు నిర్మించిన శతాబ్దాల నాటి ఈ కోటలో ఎన్నో రహస్యాలుంటాయి. ఆ రహస్యాల్ని ఎలా బయటకు తీసుకు వచ్చారు? అన్నది కథ. గతంలోనే రిలీజ్ చేసిన ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంది. ఇక ట్రైలర్‌లో హన్సిక లుక్స్, యాక్టింగ్ చాలా కొత్తగా అనిపించాయి. ఇతర ఆర్టిస్టుల లుక్స్, వేరే భాషల్లో చెప్పిన డైలాగ్స్ ఆసక్తి రేకెత్తిస్తాయి.



## అల్లరి నరేష్

# 'టర్నింగ్ పాయింట్'

వైవిధ్యమైన కథలతో ఆకట్టుకునే కథానాయకుడు త్రిగుణ్ (అదిత్ అరుణ్) హీరోగా, హెబ్బాపటేల్, ఇషాచావ్లా, వర్షిణి హీరోయిన్స్‌గా స్వాతి సినిమాస్ పతాకంపై సురేష్ దత్తి నిర్మిస్తున్న చిత్రం 'టర్నింగ్ పాయింట్'. ఈ చిత్రానికి కుహన్ నాయుడు దర్శకుడు. బుధవారం ఈ చిత్రం టీజర్‌ను వెర్సటైల్ కథానాయకుడు అల్లరి నరేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ 'టర్నింగ్ పాయింట్ టీజర్ అందర్నీ ఇంప్రెస్ చేసే విధంగా ఉంది. ఈ చిత్రం కథానాయకుడు త్రిగుణ్ మంచి కమర్షియల్ సక్సెస్ కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ చిత్రంతో అతని కెరీర్‌కు కమర్షియల్ సక్సెస్‌తో టర్నింగ్ పాయింట్‌గా నిలుస్తుందను కుంటున్నాను. ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ విజయం సాధించి, చిత్ర టీమ్ అందరికి మంచి సక్సెస్ రావాలని కోరుకుంటున్నాను' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ " క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న మా చిత్రం టీజర్‌ను నరేష్ ఆవిష్కరించడం సంతోషంగా వుంది. క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో త్రిగుణ్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నాడు. చిత్రంలోని ప్రతి సన్నివేశం ఎంతో ఉత్కంఠభరితంగా ఉంటుంది. సినిమాలో యాక్షన్ ఎపిసోడ్స్ కూడా అలరించే విధంగా వుంటాయి. మర్డర్ మిస్టరీకి సంబంధించిన సస్పెన్స్ ఎలిమెంట్స్ ఆడియన్స్ ఎంగేజ్ చేస్తాయి.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144